Follow: @ANNTELUGU
16-04-2025
ANN తెలుగు
# మహా పత్రిక
బుధవారం, హైదరాబాద్ | సంపుటి- 22 | సంచిక- 135 | పేజీలు-08 | వెల-రూ.6
PUBLISHED FROM HYDERABAD | TIRUPATI REGISTERED NUMBER: APTEL/2003/09316 WWW.EPAPER.MAHAADAILY.COM



## సరస్వతి పుష్కరాలకు సర్కారు సిద్ధం

పుష్కరాల పోస్టర్, యాప్ విడుదల చేసిన మంత్రులు

మే 15 నుండి 26 వరకు పుష్కర సంబరం

టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబు

**హైదరాబాద్, మహా:** ఈ ఏడాది సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. ఇది మే 15 నుంచి 26వ తేదీ వరకు ఈ పుష్కరాలను నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్‌ను తెలంగాణ దేవాయదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ప్రారంభించారు. పుష్కరాలకు సంబంధించిన పోస్టర్‌ను ఆమె విడుదల చేశారు. అలాగే ఈ పుష్కరాల యాప్‌ను మంత్రి శ్రీధర్ బాబు విడుదల చేశారు.

మిగతా 3లో

**టాప్ న్యూస్**

### సీఎంకు రాజాసింగ్ థ్యాంక్స్



- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేవంత్

03

### నేను రౌడీ టైప్



- కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

02

### 21న తెలంగాణ ఇంటర్ రిజల్ట్

- పరీక్షలు రాసిన 9,96,971 మంది విద్యార్థులు
- వాట్సాప్ ద్వారా కూడా రిజల్ట్



03

# ప్రజల్లోకి వెళ్ళండి.. ప్రభుత్వ ప్రతిష్ట పెంచండి

## ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం

### జూన్ 2 వరకు గ్రామాలన్నీ తిరగండి

మే 1 నుండి నేను కూడా నియోజకవర్గాలకు వస్తా

తెలంగాణ పథకాలతో మోదీ ఉక్కిరిబిక్కిరి

అందుకే ఇపుడు నేరుగా విమర్శల దాడి

గీత దాటితే ఊరుకోం.. విస్తరణపై హైకమాండ్ నిర్ణయమే ఫైనల్

పార్టీకి ఇబ్బంది కలిగిస్తే.. నేతలు ఇబ్బంది ఎదుర్కొంటారు

సన్నబియ్యం పథకం.. మన పేటెంట్ మన బ్రాండ్

**హైదరాబాద్, మహా:** పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన సీఎల్పీ సమావేశంలో సీఎం పార్టీ ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీల ముందు మాట్లాడారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కొంటారని స్పష్టం చేశారు. పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ జరుగుతుందని తెలిపారు. మంత్రివర్గ విస్తరణపై అధిష్ఠాన నిర్ణయమే ఫైనల్ అంటూ తన అభిప్రాయాన్ని స్పష్టం చేశారు.

మిగతా 2లో



### సీఎం రేవంత్ హెచ్చరిక

**ఎమ్మెల్యేల సమావేశంలో ఫటాఫట్** 02

- పార్టీని ఇబ్బంది పెట్టాలనుకుంటే ఇబ్బందిమీకే
- ప్రభుత్వానికి ఎదురులేదు.. మళ్ళీ గెలవాలనుకుంటే పార్టీ లైన్లో ఉండండి
- పదవులు ఆశించేవారు దయాకర్ లా ఓపికతో ఉండాలి

# మళ్ళీ ఉద్యోగాల జాతర

## 20 వేల ఉద్యోగాలకు లైన్ క్లియర్

నోటిఫికేషన్ల విడుదలకు కసరత్తు.. ఎస్సీ వర్గీకరణ జీవోతో లైన్ క్లియర్

ఆర్టీసీ, వైద్య విభాగాల్లో 10 వేల పోస్టులు.. సీఎం రేవంత్ ఆదేశాలతో చకచక

**హైదరాబాద్, మహా:** ఎడ్యుకేషన్ ఎంప్లాయ్ మెంటే నా బ్రాండ్ అని ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉద్యోగాల భర్తీపై మళ్ళీ ఫోకస్ పెట్టారు. రాష్ట్రంలో కీలకమైన ఎస్సీ వర్గీకరణ ప్రక్రియ పూర్తికావడంతో ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ల జారీకి తెలంగాణ ప్రభుత్వం సమాయత్తమవుతోంది. టీజీపీఎస్సీ, గురుకుల, పోలీసు, వైద్య నియామక సంస్థల ద్వారా పోస్టులను భర్తీ చేయనుంది. ఈ నెలాఖరులోగా ఉద్యోగ ప్రకటనల జారీ ప్రక్రియను మొదలు పెట్టాలని సర్కారు యోచిస్తోంది. వివిధ విభాగాల్లో ఖాళీల గుర్తింపు ప్రక్రియ పూర్తిచేసి, నియామకాలకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయనుంది. దాదాపు 20 వేల పోస్టులకు నియామక ప్రకటనలు వెలువడే అవకాశాలున్నట్లు ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

**ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్న ప్రభుత్వ యంత్రాంగం**

రాష్ట్రంలో ప్రభుత్వ కొలువుల భర్తీకి ఏటా క్యాలెండర్ (జాబ్ క్యాలెండర్) ప్రకటించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు 202425 ఏడాదికి ఉద్యోగ క్యాలెండర్‌ను జారీ చేసింది.

మిగతా 2లో

### ఎంఐఎం మా ప్రధాన శత్రువు

- కాంగ్రెస్, బీఆర్ఎస్ లకు బిగ్ బాస్ ఓవైసీ
- రేవంత్ ప్రభుత్వం పూర్తికాలం అధికారంలో ఉండాలి
- మేం ఏ ప్రభుత్వాన్ని కూల్చం
- త్వరలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక
- హైదరాబాద్ అభివృద్ధి జరగకూడదని అనుకుంటానా?
- త్వరలో నితిన్ గడ్కరీతో ప్రారంభోత్సవాలు
- మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

వివరాలు 3లో

## సర్కారును కూల్చే కుట్ర

### తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు

బీఆర్ఎస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు, కాంగ్రెస్ నేతలు

కూలడం ఖాయమంటూ మరోసారి కొత్త వ్యాఖ్యలు

అవి కేసీఆర్ మాటలేనంటూ పొంగులేటి ధ్వజం

**హైదరాబాద్, మహా :** బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఒక్కసారిగా మండిపడింది. కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన బిల్డర్లు, పారిశ్రామికవేత్తలు ప్రభుత్వాన్ని పడగొట్టాలంటున్నారని , అవసరమైతే ఎమ్మెల్యేలను కొనుగోలు చేయాలని, ఆ ఖర్చును తామే భరిస్తామంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. ఈ వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు మంగళవారం విరుచుకుపడగా, కూలడం పక్కా అంటూ మరోసారి అవే వ్యాఖ్యలు చేశారు.

మిగతా 2లో



### మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి మానవత్వం

విమానంలో సీపీఆర్ చేసి ప్రాణం కాపాడిన ప్రీతి

వివరాలు 2లో

## రెడ్ జోన్‌లో ఢిల్లీ, ముంబై

### ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం

పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల ఆయుర్దాయం తగ్గుతుందన్న కేంద్ర మంత్రి గడ్కరీ

శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచన

ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి

**మహా :** కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబై నగరాలు రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజులు ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పదేళ్లు తగ్గుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.

మిగతా 2లో



### ఇంటర్ సిలబస్ మార్పు

- జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా మార్పులు
- రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే ఈ ఏడాదే అమలు
- తెలంగాణ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య

మిగతా 2లో

## కాంగ్రెస్ అగ్రనేతలపై ఈడీ ఛార్జ్‌షీట్

### ఛార్జిషీట్ లో సోనియా, రాహుల్ పేర్లు.. నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక మలుపు



**ఢిల్లీ, మహా :** నేషనల్ హెరాల్డ్ కేసులో మంగళవారం కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసును దర్యాప్తు చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తన ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ ఎంపీలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ పేర్లతోపాటు ఆ పార్టీ విదేశీ విభాగం చీఫ్ శ్యామ్ పిట్రోడా పేరును చేర్చింది.

మిగతా 2లో

## పెరుగుతున్న ఎండలు

వడదెబ్బ మృతులకు ఎక్స్ గ్రేషియా పెంపు

ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

కుటుంబానికి 4 లక్షల రూపాయలు

**మహా :** రాష్ట్రంలో ఇప్పటికే ఎండలు మండిపోతున్నాయి. రానున్న రోజులలో మరింత ఎండల తీవ్రత ఉంటుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో వడదెబ్బ ప్రభావం ఎక్కువగా ఉండొచ్చని ఐఎండీ చేసిన సూచనలతో రేవంత్ సర్కార్ అప్రమత్తమైంది.

మిగతా 2లో



# ప్రజల్లోకి వెళ్ళండి.. ప్రభుత్వ ప్రతిష్ట పెంచండి



(మొదటి పేజీ తరువాయి)

విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగంలేదన్నారు. జనంలోకి వెళ్లి ప్రభుత్వ పథకాల గురించి వివరించి ప్రభుత్వ ప్రతిష్ఠను పెంచాలన్నారు. ఇప్పటి నుండి జూన్ 2 దాకా అందరూ నియోజకవర్గంలోని గ్రామాలన్నీ తిరగాలన్నారు. మే 1 నుండి తాను కూడా నియోజకవర్గాల పర్యటనకు వస్తానన్నారు. ఈ సమావేశానికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు, ఎమ్మెల్సీలు ఎమ్మెల్యేలు, ఎంపీలు హాజరయ్యారు.

**సన్నబియ్యం పథకం ఒక అద్భుతం**

ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని కొన్ని సమస్యలకు తమ ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందని సీఎం పేర్కొన్నారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమని ఆనాడు రూ.2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండే పథకమని సీఎం వివరించారు. భూ భారతిని రైతులకు చేరవేయాలన్నారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్ల పథకం ఆదర్శంగా నిలిచిందని క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ధిదారులకే అందాలని దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్న సీఎం విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని ఇది ప్రభుత్వ పారదర్శక పాలనకు నిదర్శనమని వెల్లడించారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని తెలిపారు.

**మళ్ళీ గెలవాలంటే ప్రజల్లోకి వెళ్ళండి**

హెచ్‌సీయూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్‌తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందని, ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని రేవంత్ రెడ్డి విమర్శించారు. బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయని ఆరోపించారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందని మనం ఎంత మంచి చేసినా ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదన్నారు. మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వివరించారు. మీ నియోజకవర్గంలో ఏం కావాలో ఒక నివేదిక తయారు చేసుకోవాలని ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఆ పనులను పూర్తి చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని స్పష్టం చేశారు. నిన్న మొన్నటి వరకు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారన్నారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి,బిక్కిరి అవుతున్నారని తెలిపారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు.

# మళ్ళీ ఉద్యోగాల జాతర

## 20 వేల ఉద్యోగాలకు లైన్ క్లియర్

నోటిఫికేషన్ల విడుదలకు కసరత్తు.. ఎస్సీ వర్గీకరణ జీవోతో లైన్ క్లియర్

ఆర్టీసీ, వైద్య విభాగాల్లో 10 వేల పోస్టులు.. సీఎం రేవంత్ ఆదేశాలతో చకచక

(మొదటి పేజీ తరువాయి)

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ప్రక్రియ పూర్తయ్యేంతవరకు కొత్త నోటిఫికేషన్లు జారీ చేయబోమని సర్కారు స్పష్టం చేసింది. దీంతో గత ఏడాది సెప్టెంబరు నుంచి వెలువడాల్సిన ఉద్యోగ నియామక ప్రకటనలు నిలిచిపోయాయి. దీంతో జాబ్ క్యాలెండర్ ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయింది. సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఈ నెల 14 నుంచి వర్గీకరణ అమల్లోకి వచ్చింది. వర్గీకరణ పూర్తికావడంతో ప్రభుత్వం ఖాళీల గుర్తింపు ప్రక్రియను మొదలుపెట్టనుంది. రెండు, మూడు రోజుల్లో పలు విభాగాల అధికారులు సమావేశమై ఉద్యోగ ఖాళీలు గుర్తించనున్నారు.

**కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేసే అవకాశం**

కనీసం 20 వేల ఉద్యోగాలు భర్తీ చేయాలన్న లక్ష్యంతో సర్కారు ఉంది. ఆర్టీసీ, వైద్య విభాగాల పరిధిలోనే దాదాపు 10 వేల వరకు పోస్టులు ఉంటాయని అంచనా వేస్తున్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ల్యాబ్ టెక్నీషియన్లు, స్టాఫ్‌నర్సులు, ఫార్మాసిస్టులు కలిపి దాదాపు ఐదు వేల ఖాళీలు ఉన్నాయి. ఇంజినీరింగ్ విభాగాల్లోనూ 23 వేల వరకు ఖాళీలు ఉన్నట్లుగా సమాచారం. కొన్ని పోస్టుల భర్తీకి ప్రతిపాదనలు కమిషన్‌కు చేరినట్లుగా తెలిసింది. మరో గ్రూప్ 1 నోటిఫికేషన్ జారీకి పోస్టులను ప్రభుత్వం గుర్తిస్తోంది. గురుకుల, ప్రభుత్వ ఉపాధ్యాయ పోస్టుల ఖాళీలు భారీగా ఉన్నాయి. గత గురుకుల నియామక ప్రక్రియలో దాదాపు రెండు వేల వేల పోస్టులు బ్యాక్‌లాగ్‌గా మారాయి. గ్రూప్4 స్థాయి ఉద్యోగాలతో పాటు పోలీసు విభాగంలోనూ భారీగా ఖాళీలున్నట్లుగా ప్రభుత్వ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

## తెలంగాణ మోడల్

దేశంలో తెలంగాణ మోడల్‌పై చర్చ జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయన్నారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలని డిమాండ్ చేశారు. సన్న బియ్యం మన పథకం మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.

# సీఎం రేవంత్ హెచ్చరిక

- ఎమ్మెల్యేల సమావేశంలో ఫటాఫట్
- పార్టీని ఇబ్బంది పెట్టాలనుకుంటే ఇబ్బంది మీకే
- ప్రభుత్వానికి ఎదురులేదు.. మళ్ళీ గెలవాలనుకుంటే పార్టీ లైన్లో ఉండండి
- పదవులు ఆశించేవారు దయాకర్ లా ఓపికతో ఉండాలి

**హైదరాబాద్, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గేర్ మార్చారు. ఎమ్మెల్యేల సమావేశంలో ప్రభుత్వ పథకాలు, విజయాలు వివరిస్తూనే కర్తవ్యబోధ చేశారు. ఎమ్మెల్యేగా గెలిచేశాం అని చాలా మంది రిలాక్స్ అవుతున్నారని, వీకెండ్ పాలిటిక్స్ చేస్తున్నారని.. అలా చేస్తే రెండోసారి గెలుపు ఉండదన్నారు. మళ్ళీ గెలవాలనుకున్నవారు నిరంతరం ప్రజల్లో ఉండాలని, ప్రభుత్వ పథకాలు వివరిస్తూ ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. మంత్రివర్గ విస్తరణ పైనా హాట్ కామెంట్స్ చేశారు. అది హైకమాండ్ చేతుల్లో ఉందని, ఓపిక లేకుండా బహిరంగంగా పార్టీని ఇబ్బందిపెట్టేలా మాట్లాడాలనుకుంటే పార్టీ ఎవరికీ భయపడదని తేల్చిచెప్పారు. పార్టీనే అల్టిమేట్ అని, ఇబ్బంది పెట్టాలనుకున్నవారికే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. రెండోసారి ప్రభుత్వం వచ్చేందుకు, కొత్తగా ఎన్నికైన ఎమ్మెల్యేలు రెండోసారి గెలిచేందుకు కష్టపడాలని సూచించారు. రేపటి నుండి ప్రతీ ఎమ్మెల్యే గ్రామాల్లో ఉండాలని, ప్రజల్లో లేకపోతే ప్రతిపక్షం మాటలే ప్రజల్లోకి వెళ్తాయని తప్పుడు ప్రచారాన్ని ఎప్పటికపుడు ఖండించాలన్నారు. తెలంగాణ మోడల్ పై దేశవ్యాప్త చర్చ జరుగుతున్నదని, మోదీకి మన పథకాలు గుదిబండగా మారాయన్నారు. బిజెపి, బిఆర్ఎస్ విషప్రచారాలను ఎప్పటికపుడు ఖండించాలన్నారు. పార్టీ లైన్ దాటి ఎవరూ మాట్లాడకూడదని.. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తా అంటే కుదరదని అన్నారు. భయపడే పరిస్థితిలో పార్టీ లేదని చెప్పారు. అద్దంకి దయాకర్‌లాగా అందరూ ఓపికతో ఉండాలని.. దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టే ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మంత్రివర్గ విస్తరణ అంశం హైకమాండ్ చూసుకుంటుందని.. దీని గురించి ఎవరూ బహిరంగంగా బయట మాట్లాడొద్దని స్వీట్ వార్నింగ్ ఇచ్చారు.

**ఎమ్మెల్యేలకు వ్యక్తిగత అపాయింట్ మెంట్ ఇస్తా**

మనందరి లక్ష్యం ఒక్కటే అయ్యి ఉండాలి.. రెండోసారి ప్రభుత్వాన్ని తీసుకురావడమే లక్ష్యంగా పనిచేయాలి. సన్నబియ్యం పంపిణీ విషయంలో ప్రభుత్వానికి చాలా మంచి పేరు వచ్చింది.. దాన్ని పక్కదారి పట్టించడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తోంది. దీనిని అందరూ సమర్థవంతంగా తిప్పటికొట్టాలి. త్వరలోనే ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా అపాయింట్‌మెంట్ ఇస్తా. రెండోసారి గెలవడానికి మీ నియోజకవర్గాల్లో ప్రభావితం చేసే పనులను తీసుకురండి.. దగ్గరుండి నేనే చేయిస్తా అని సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

## సోషల్ మీడియా వాడాలి

ఒక్క ఎమ్మెల్యే కూడా సోషల్ మీడియా వాడటం లేదని సీఎం ఫైర్ అయ్యారు. ప్రభుత్వంపై విపక్షాలు నెగిటివ్ ప్రచారం చేస్తుంటే ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. కొందరు ఎమ్మెల్యేలు వారి వారి నియోజకవర్గాలను వదిలి హైదరాబాద్‌కే పరిమితం అవుతున్నారని.. వీకెండ్ రాజకీయాలు చేయొద్దంటూ హితవు పలికారు.



## మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి మానవత్వం

### విమానంలో సీపీఆర్ చేసి ప్రాణం కాపాడిన ప్రీతి

**మహా:** విమానంలో సీపీఆర్ చేసి మాజీ మంత్రి మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతి రెడ్డి అత్యవసర సమయంలో ప్రాణాలు కాపాడారు. శనివారం అర్ధరాత్రి ఇండిగో విమానంలో ప్రయాణిస్తుండగా మూర్ఛపోయి, నోట్లో నుండి ద్రవం కారుతూ తీవ్ర అనారోగ్యానికి గురైన 74 ఏళ్ల వృద్ధుడు బీపీ తక్కువగా ఉందని నిర్ధారణకు వచ్చి వెంటనే సీపీఆర్ చేసి వృద్ధుడి ప్రాణాలు డాక్టర్ ప్రీతి రెడ్డి కాపాడింది. విమానం ల్యాండ్ అయిన వెంటనే వృద్ధుడిని ఆసుపత్రికి తరలించి ఎయిర్ పోర్ట్ సిబ్బంది చికిత్స అందించారు. డాక్టర్ ప్రీతిరెడ్డి మానవత్వాన్ని అందరూ అభినందిస్తున్నారు.

# ఇంటర్ సిలబస్ మార్పు

- జాతీయ విద్యావిధానానికి అనుగుణంగా మార్పులు
- రాష్ట్ర ప్రభుత్వం ఆమోదిస్తే ఈ ఏడాదే అమలు
- తెలంగాణ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య



**హైదరాబాద్, మహా:** వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి ఇంటర్ సిలబస్ మార్పుపై తెలంగాణ ఇంటర్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య క్లారిటీ ఇచ్చారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ సిలబస్ మార్పు నిజమేనని, రానున్న విద్యా సంవత్సరం నుంచి మారిన సిలబస్ అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు. పదేళ్ల నుంచి ఒకటే సిలబస్ ఉండటంతో జాతీయ విద్యావిధానంకు అనుగుణంగా మార్పులు చేయడం అనివార్యమైందన్నారు. ఇంటర్ సిలబస్ మార్పుపై సబ్జెక్ట్ ఎక్స్ పర్ట్స్ కమిటీని గతంలో రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ఆ కమిటీలో పదో తరగతి పాఠాలు చెప్పే ఉపాధ్యాయులు, జూనియర్ లెక్చరర్లు, డిగ్రీ క్లాసులు చెప్పే లెక్చరర్లు, ప్రొఫెసర్లు ఉన్నారు. వీరంతా అధ్యయనం చేసి ఇంటర్ సిలబస్ మార్పులపై ప్రభుత్వానికి తుది నివేదిక అందజేశారు. ప్రస్తుతం ఉన్న సిలబస్ స్థానంలో కీలక సూచనలు చేశారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించాక, ఇంటర్ బోర్డు అధికారికంగా సిలబస్‌ను ప్రకటించనుంది. ఇంటర్ కొత్త సిలబస్‌లో తెలంగాణ చరిత్రను అడాప్ట్ చేసుకునే వీలుంది. అదే విధంగా సైన్స్, మ్యాథ్స్ విద్యార్థుల కోసం స్కిల్ ఇంప్రూవ్‌మెంట్ సిలబస్‌ను జోడించే అవకాశాలు కనిపిస్తున్నాయి. నీట్ కోసం ప్రత్యేకంగా వేరే సబ్జెక్టులు విద్యార్థులు ప్రిపేర్ అవుతున్న వేళ అలాంటి వాటికి చెక్ పెట్టేలా మార్పులు ఉండనున్నాయి. అయితే ఇంటర్ సిలబస్‌లో సెకెండ్ లాంగ్వేజ్‌గా సంస్కృతంను తీసుకొచ్చామన్నది అవాస్తమని బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య తెలిపారు. ఇటీవల ప్రభుత్వం నుంచి సంస్కృతం లాంగ్వేజ్ రిక్వైర్‌మెంట్‌ను తెలుసుకోవాలని ఆదేశాలు వచ్చాయన్నారు. దాని ఆధారంగా కాలేజీల నుంచి సమాచారం తీసుకునేందుకు ప్రిన్సిపాల్స్‌కు సర్క్యూలర్ జారీ చేశామన్నారు. కేవలం అభిప్రాయ సేకరణ కోసం ఇచ్చిన సర్క్యూలర్ పై సంస్కృతంను తెలుగు స్థానంలో తీసుకొచ్చామని అబద్ధం ప్రచారం చేస్తున్నారని కృష్ణ ఆదిత్య తెలిపారు.

# పెరుగుతున్న ఎండలు

(మొదటి పేజీ తరువాయి)

వడగాల్పులను విపత్తుగా ప్రకటించిన ప్రభుత్వం ముందస్తు చర్యలకు రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే హీట్ వేవ్, సన్ స్ట్రోక్ లను రాష్ట్ర నిర్దిష్ట విపత్తులుగా ప్రకటిస్తూ మంగళవారం ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వులను జారీ చేసింది. తీవ్ర ఎండల వల్ల వచ్చే వడగాల్పులను రాష్ట్ర నిర్దిష్ట విపత్తుగా ప్రకటించాలని భావించింది. ఇకనుంచి వడదెబ్బ బారిన పడే బాధిత కుటుంబాలకు అండగా ఉండాలని వారికి ఉపశమనం కల్పించే ఉద్దేశంతో ఎక్స్‌గ్రేషియాను పెంపు చేసింది. ఆపద్బంధు పథకం క్రింద నాలుగు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా పునరావాస సహాయ నిబంధనల ప్రకారం ఎక్స్‌గ్రేషియా అందించాలని నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం వారికి అందించే ఆర్థిక సహాయాన్ని భారీగా పెంచింది. ఇప్పటివరకు ఆపద్బంధు పథకం కింద బాధిత కుటుంబాలకు 50 వేల రూపాయల ఎక్స్‌గ్రేషియా అందించేవారు. అయితే తాజా ప్రకటన ప్రకారం వడదెబ్బతో మరణించిన ప్రతి వ్యక్తి కుటుంబానికి విపత్తు ప్రతిస్పందన నిధి నుండి ఆపద్బంధు పథకం కింద నాలుగు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని నిర్ణయించింది. ఒక్కసారిగా 50 వేల నుంచి నాలుగు లక్షల రూపాయలకు ఈ పరిహారం పెంపుదల చేయడంతో బాధిత కుటుంబాలకు కొంతైనా భరోసా లభిస్తుందని ప్రభుత్వం భావిస్తుంది. వడదెబ్బ కారణంగా ప్రాణాలను కోల్పోయిన వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తుంది. ఇక ఇదే సమయంలో ఈ సంవత్సరం వడగాల్పులు ఎక్కువగా ఉంటాయని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. తీవ్రంగా ఎండలు ఉన్నాయని, తీవ్రంగా వడగాలులు వీచే సమయంలో, ఎండలు ఉన్న సమయంలో బయటకు రావద్దని పేర్కొంది. తీవ్రమైన ఎండల నేపథ్యంలో వాతావరణ శాఖ సూచనలను, వైద్య ఆరోగ్య శాఖ సూచించే జాగ్రత్తలను పాటించాలని పేర్కొంది.

## రెడ్ జోన్‌లో ఢిల్లీ, ముంబై

(మొదటి పేజీ తరువాయి)

ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకు ఇచ్చే ప్రాధాన్యతను పర్యావరణానికి కూడా ఇవ్వాలని అన్నారు. పెట్రోల్, డీజిల్ కాలుష్యానికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. వాహనాలలో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని అన్నారు. భారతదేశం సుమారు రూ. 22 లక్షల కోట్ల విలువైన శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటోందని గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించాల్సిన సమయం ఆసన్నమైందని అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా చేసుకొని భారత్ ముందుకు సాగుతోందని అన్నారు. విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాలలో ప్రపంచస్థాయి సదుపాయాలను కల్పించడంపై దృష్టి సారించిందని తెలిపారు. అభివృద్ధి చెందిన దేశాల లాజిస్టిక్ ఖర్చులు 12% లోపు ఉంటే మన ఖర్చులు 16% ఉన్నాయని అన్నారు.

# నేను రౌడీ టైప్

## కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు

**నిజామాబాద్, మహా:** తాను.. మాజీ సీఎం కేసీఆర్ లాగా మంచి దాన్ని కాదని.. మనదంతా రౌడీ టైప్ అంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. బాన్సువాడలో బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో కవిత పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఇతర పార్టీల నాయకులు, పోలీసులు సైతం తమను బెదిరించారని కవితకు నేతలు, కార్యకర్తలు చెప్పుకున్నారు. దీనిపై ఎమ్మెల్సీ కవిత తనదైన స్టైల్‌లో మండిపడ్డారు. తాను.. మాజీ సీఎం కేసీఆర్ లాగా మంచి దాన్ని కాదని.. మనదంతా రౌడీ టైప్ అంటూ శివాలెత్తిపోయారు. తమ నేతలు, కార్యకర్తలపై అక్రమ కేసుల్ని పెడుతున్న అధికారులు, వేధిస్తున్న నేతల పేర్లు పింక్ బుక్ లో ఎంట్రీ చేస్తున్నామని ఏ ఒక్కర్ని కూడా వదలమని కూడా హెచ్చరించారు. ఎవరెవరు బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లను బరాబర్ పింక్ బుక్కులో రాసుకుంటాం.. బెదిరింపులకు పాల్పడేవారిని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టేదే లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ రజతోత్సవ సభకు వెళ్లవద్దని కొంత మంది ఫోన్లు చేసి బెదిరిస్తున్నట్లు తెలిసింది. కేసులు పెట్టించి పోలీస్ స్టేషన్లకు ఈడ్చిన వాళ్లను క్షమించే ప్రసక్తే లేదు. బీఆర్ఎస్ కార్యకర్తలను వేధించే కాంగ్రెస్ నాయకులు, అధికారులు ఎవరైనా ఊరుకునేదే లేదు. కాంగ్రెస్ నాయకుల తాటాకు చప్పుళ్లకు భయపడేదే లేదు. వాళ్ల తాతలు, ముత్తాతలు, జేజమ్మలు ఎవరు దిగొచ్చినా కూడా భయపడేవాళ్లెవరూ లేరు ఇక్కడ అని ఎమ్మెల్సీ కవిత తేల్చిచెప్పారు.



# కాంగ్రెస్ అగ్రనేతలపై ఈడీ ఛార్జ్‌షీట్

## ఛార్జిషీట్ లో సోనియా, రాహుల్ పేర్లు.. నేషనల్ హెరాల్డ్ కేసులో కీలక మలుపు

(మొదటి పేజీ తరువాయి)

అయితే ఈ ఛార్జ్‌షీట్‌లో సోనియా, రాహుల్ పేర్లు చేర్చడం ఇదే తొలిసారి. హర్యానాలో జరిగిన రియల్ ఎస్టేట్ ఒప్పందంతో సంబంధమున్న మనీ ల్యాండరింగ్ ఆరోపణల నేపథ్యంలో వ్యాపారవేత్త, ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రాను ఈడీ సోమవారం ప్రశ్నించింది. ఈ ఘటన చోటు చేసుకొన్న కొన్ని గంటలకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఈ కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీన జరపాలని ఈడీ ప్రత్యేక కోర్టు నిర్ణయించింది. 2012లో నేషనల్ హెరాల్డ్‌పై బీజేపీ సీనియర్ నేత సుబ్రహ్మణ్య స్వామి దాఖలు చేసిన ఫిర్యాదుతో ఈ కేసు విచారణ ప్రారంభమైంది. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీతోపాటు ఇతరులు యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థ ద్వారా అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ ను స్వాధీనం చేసుకున్నారరని.. తద్వారా దీని నుంచి విలువైన ఆస్తులను అక్రమంగా పొందారని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సోనియా, రాహుల్, శ్యామ్ ప్రిటాడో, సుమన్ దూబే తదితరులపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది.

# జపాన్‌కు సీఎం రేవంత్ రెడ్డి

## పెట్టుబడులు ఆకర్షించడమే ప్రధాన లక్ష్యం.. నేటి నుండి 23 దాకా టూర్

## విదేశీపర్యటనలతో భారీ పెట్టుబడులు రాబడుతున్న సీఎం



**హైదరాబాద్, మహా:** తెలంగాణ ముఖ్యమంత్రి కే.రేవంత్ రెడ్డి, రాష్ట్ర అధికారుల బృందం జపాన్ పర్యటనకు సిద్ధమయ్యారు. ఈ పర్యటన 2025 ఏప్రిల్ 16 నుంచి 22 వరకు కొనసాగనుంది. జపాన్‌లో ముఖ్యంగా టోక్యో, మౌంట్ ఫుజి, ఒసాకా, హీరోషిమా నగరాల్లో పర్యటించనున్నారు. ఈ పర్యటన తెలంగాణకు పెట్టుబడులు, పారిశ్రామిక సాంకేతిక సహకారాన్ని పెంచేందుకు ఎంతో కీలకమైనవని చెప్పవచ్చు.

**పర్యటన ప్రధాన లక్ష్యాలు**

పెట్టుబడులు ఆకర్షించడం: జపాన్ ప్రముఖ పారిశ్రామిక వేత్తలతో సమావేశాలు నిర్వహించి, తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడానికి చర్చలు జరపడం

సాంకేతిక సహకారం: జపాన్ ప్రఖ్యాత కంపెనీలతో, ముఖ్యంగా టయోటా, తోషిబా, ఐసిన్ వంటి సంస్థలతో సాంకేతిక పరిజ్ఞానం గురించి చర్చించడం

**ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025:** తెలంగాణ పెవిలియన్ ప్రారంభం. తెలంగాణ ఈ ఎక్స్పోలో ముఖ్యమైన భాగంగా నిలబడనున్నారు పరిశ్రమల అభివృద్ధి: తెలంగాణలో పరిశ్రమల అభివృద్ధి కోసం జపాన్‌లోని పరిశ్రమలకు మద్దతు అందించడం.

**పర్యటన షెడ్యూల్**

**16 ఏప్రిల్ (బుధవారం) – టోక్యో**

**ప్రారంభం:** ముఖ్యమంత్రి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రాష్ట్ర అధికారుల బృందం బెంగుళూరులోని ఎయిర్‌పోర్టు నుంచి జపాన్‌కు బయలుదేరతారు.

**జపాన్ చేరుకోవడం:** నారిటా ఎయిర్‌పోర్టు (టోక్యో) లో చేరుకున్న తర్వాత, భారత రాయబారితో సమావేశం జరుగుతుంది

**17 ఏప్రిల్ (గురువారం) – టోక్యో**

**పలువురు సంస్థలతో సమావేశాలు:** ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు, సోనీ గ్రూప్, జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ (JICA), JETRO, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ వంటి సంస్థలతో ముఖ్యమంత్రి బృందం సమావేశం ఉంటుంది.

**తోషిబా ఫ్యాక్టరీ సందర్శన:** సాయంత్రం, టోక్యోలోని తోషిబా ఫ్యాక్టరీని సందర్శించి, వాటి పరిశ్రమ విధానాలను తెలుసుకోనున్నారు.

**18 ఏప్రిల్ (శుక్రవారం) – టోక్యో**

**గాంధీ విగ్రహానికి పుష్పాంజలి:** టోక్యోలోని గాంధీ విగ్రహం వద్ద పుష్పాంజలి సమర్పణ

**టోక్యో గవర్నర్‌తో సమావేశం:** జపాన్ రాష్ట్ర ప్రభుత్వ పెద్దతో మర్యాదపూర్వక సమావేశం

ప్రముఖ కంపెనీల CEOsతో సమావేశాలు: టయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీ కంపెనీల సీఈవోలతో వేర్వేరు సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో ఇన్నోవేటివ్ సాంకేతిక పరిజ్ఞానంపై చర్చలు జరుగుతాయి.

ఇండియన్ ఎంబసీ ఆర్గనైజ్ ఇండస్ట్రీ సమావేశం: ఈ సమావేశంలో ఇండస్ట్రీ పట్ల జపాన్ నుంచి మద్దతు పొందేందుకు చర్చలు కొనసాగిస్తారు

**సుమిదా రివర్ ఫ్రంట్ సందర్శన:** టోక్యోలోని సుమిదా రివర్ ఫ్రంట్‌ను సందర్శించి, ప్రాజెక్టులు, వాటి శాస్త్రవేత్తలతో చర్చలు జరగతాయి.

**19 ఏప్రిల్ (శనివారం) - ఒసాకా**

**మౌంట్ ఫుజి ప్రాంత సందర్శన:** ఒసాకా నుంచి మౌంట్ ఫుజి సందర్శనకు వెళ్లి, దీంతో పాటు ఆ ప్రాంతం సాంస్కృతిక వైవిధ్యాన్ని అధ్యయనం చేస్తారు

**అరకురయామా పార్క్ సందర్శన:** ఈ పర్యటనలో భాగంగా, అరకురయామా పార్క్ సందర్శించి, పరిసరాలపై అవగాహన పెంచుకుంటారు

**20 ఏప్రిల్ (ఆదివారం) - కిటాక్యూషు సిటీ → ఒసాకా**

**మేయర్‌తో సమావేశం:** ఈ రోజు కిటాక్యూషు సిటీలోని మేయర్‌తో సమావేశం నిర్వహించి, జపాన్ నగరాల నుంచి పరిశ్రమల అభివృద్ధికి సంబంధించిన చర్చలు కొనసాగిస్తారు

**ఎకో టౌన్ ప్రాజెక్టు సందర్శన:** ఎకో టౌన్ ప్రాజెక్ట్ పై చర్చలు జరుపుతూ, పరిసరాల్లో వాతావరణ పరిరక్షణకు సంబంధించిన వాటిపై అవగాహన పెంచుతారు

**21 ఏప్రిల్ (సోమవారం) – ఒసాకా**

టెక్స్‌కో వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం: ఈ రోజు ముఖ్యమైన సంఘటనగా, ఒసాకా లోని వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభం

**బిజినెస్ రౌండ్‌టేబుల్:** ఈ సమావేశంలో జపాన్‌లోని ప్రముఖ పారిశ్రామికవేత్తలు, చీఫ్ ఎగ్జిక్యూటివ్స్‌తో ఒక రౌండ్‌టేబుల్ సమావేశం జరిపి, తెలంగాణలో పెట్టుబడులపై చర్చలు జరుపుతారు.

**ఒసాకా రివర్ ఫ్రంట్ సందర్శన:** ఒసాకా నగరంలోని ప్రఖ్యాత రివర్ ఫ్రంట్ ను సందర్శించి, ఆ ప్రాంతం అభివృద్ధిపై చర్చలు జరుగుతాయి.

22 ఏప్రిల్ (మంగళవారం) - ఒసాకా → హిరోషిమా

**హిరోషిమా పీస్ మెమోరియల్ సందర్శన:** ఈ రోజు హిరోషిమా పీస్ మెమోరియల్‌ను సందర్శించి, శాంతి, సమాజాన్ని ప్రోత్సహించడంపై చర్చలు జరిపే అవకాశం.

**హిరోషిమా జపాన్‌ఇండియా బిజినెస్ లంచ్:** ఈ భేటీలో, జపాన్‌లోని భారతదేశంలోని వ్యాపార ప్రతినిధులతో కలిసి భవిష్యత్తులో బిజినెస్ ప్రాజెక్టులు గురించి చర్చ

**మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీ సందర్శన:** హిరోషిమాలోని మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీను సందర్శించి, ఆటోమొబైల్ పరిశ్రమ అభివృద్ధిపై చర్చలు

**23 ఏప్రిల్ – హైదరాబాద్ తిరుగు**

ఈ జపాన్ పర్యటన పూర్తి అయిన అనంతరం, 23వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన బృందం ఒసాకా నుంచి తిరిగి హైదరాబాద్ చేరుకుంటారు

**పెట్టుబడులు, పరిశ్రమల అభివృద్ధి**

ఈ పర్యటన ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి జపాన్ నుంచి భారీ పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక అభివృద్ధిని పెంచడం, సాంకేతిక సహకారం అందించడం లక్ష్యంగా సాగుతోంది. 2025లోని ఓసాకా వరల్డ్ ఎక్స్పో 2025లో తెలంగాణ పెవిలియన్ ప్రారంభించడం, రాష్ట్ర సంస్కృతి, సాంకేతికత, పరిశ్రమలను ప్రపంచానికి పరిచయం చేయడంలో కీలకం కానుంది.

# సర్కారును కూల్చే కుట్ర

(మొదటిపేజీ తరువాయి)

తనపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలపై ధ్వజమెత్తారు. దుబ్బాక ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని పడగొట్టాలనే యత్నాన్ని కుట్రకోణంగా భావిస్తున్నామని విప్ ఆది శ్రీనివాస్ మండిపడ్డారు. కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై విచారణ జరిపించాలని సీఎంను కోరుతామన్నారు. కుట్ర కోణం ఉన్నట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆది శ్రీనివాస్ అన్నారు. బీఆర్ఎస్ నాయకులకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ఈర్ష్య ఎందుకని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. అందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలనే కోరుకుంటున్నారని, మరో ఐదేళ్లు కూడా మా ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.

**కేసీఆర్ ఆత్మ కొత్త ప్రభాకర్ రెడ్డి: పొంగులేటి**

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తమ ప్రభుత్వాన్ని పడగొట్టే కుట్ర జరుగుతోందని అన్నారు. కుట్రలో భాగంగానే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆ వ్యాఖ్యలు చేశారని ఫైర్ అయ్యారు. ప్రభుత్వాన్ని కలుస్తామని బీఆర్ఎస్ నేతలు పదే పదే అంటున్నారు.. ప్రజా బలం లేని బీఆర్ఎస్ రూ.వేల కోట్లతో రాజకీయం చేయాలని చూస్తోందని ధ్వజమెత్తారు. ఇందిరమ్మ ప్రభుత్వాన్ని కూల్చాలనేది కేసీఆర్ ఆలోచనేనని.. కేసీఆర్ నోటి వెంట వచ్చిన మాటలే కొత్త ప్రభాకర్ రెడ్డి నోట వచ్చాయని సంచలన ఆరోపణలు చేశారు. కేసీఆర్ ఆత్మ కొత్త ప్రభాకర్ రెడ్డి మంత్రి హాట్ కామెంట్స్ చేశారు. ధరణిలో లబ్ధిపొందిన బీఆర్ఎస్ బినామీలే ప్రభుత్వాన్ని కూల్చాలనుకుంటున్నారని ప్రభాకర్ రెడ్డి చెప్పారని అన్నారు. భూభారతి రావడంతో అక్రమంగా భూములు పొందిన వారి గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని ఫైర్ అయ్యారు. భూభారతితో కొల్లగొట్టిన భూములన్నీ వెనక్కి తిరిగొస్తాయనే భయంతో ఈ వ్యాఖ్యలు చేశారని అన్నారు. దమ్ముంటే ఎంతమంది ఎమ్మెల్యేలను కొంటారో కొనండని మంత్రి పొంగులేటి సవాల్ చేశారు. ప్రభుత్వాన్ని కుల్చే కుట్రలు జరిగితే కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హెచ్‌సీయూ భూముల అక్రమార్కులకు కట్టబెట్టాలని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. అందుకోసమే ఇలాంటి కుట్రలకు తెర లేపుతోందని, ఎన్ని కుట్రలు కుతంత్రాలు చేసినా, భూభారతి అమలు చేస్తామన్నారు.



**కేసీఆర్ కుట్ర: టీపీసీసీ చీఫ్**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యలపై టీపీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ స్పందించారు. కొత్త ప్రభాకర్ రెడ్డి మాటల వెనుక కుట్ర కోణం ఉందన్నారు. ఇలాంటి చోటా మోటా వ్యాఖ్యలకు భయపడేది లేదన్నారు. కాంగ్రెస్ కు ప్రజా బలం ఉందని స్పష్టం చేశారు. కేసీఆర్ మొదటి నుండి ప్రభుత్వంపై కుట్రలు చేస్తున్నాడన్నారు.

**ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదు: మంత్రి పొన్నం**

కొత్త ప్రభాకర్ రెడ్డి కామెంట్స్ పై మంత్రి పొన్నం సెటైరికల్ కౌంటర్ వేశారు. కొత్త ప్రభాకర్ రెడ్డిది ట్రాన్స్‌పోర్ట్ వ్యాపారం అనుకున్నా.. కానీ ఈ మధ్య జ్యోతిష్యం కూడా చెబుతున్నారని విమర్శించారు. మీరు ప్రభుత్వాన్ని కూలుస్తాం అంటే ఊరుకుంటామా? అని ప్రశ్నించారు. పడగొట్టుదాం రండీ అంటే పోవడానికి ఇక్కడ ఎవరూ చేతులు కట్టుకుని కూర్చోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

**విచారణ జరిపించాలి : ఎంపీ చామల కిరణ్**

కొత్త ప్రభాకర్ రెడ్డి కి నార్కో ఎనాలసిస్ టెస్ట్ చేయించాలని, ఎంపీ చామలకిరణ్ అన్నారు. విచారణ చేయించి.. ఆ వ్యాపారులు, బిల్డర్లు ఎవరో నిజాలు చెప్పించాలని సీఎంను కోరారు. బీజేపీతో కలిసి గుజరాత్ వ్యాపారులతో కలిసి బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని, సిగ్గు శరం లేకుండా ఏది పడితే అది మాట్లాడుతున్నారని ఆరోపించారు. 7లక్షల కోట్ల అక్రమ సంపాదనతో బిఆర్ఎస్ కూల్చివేత రాజకీయాలు చేస్తున్నదన్నారు.

## సరస్వతి పుష్కరాలకు సర్కారు సిద్ధం

(మొదటిపేజీ తరువాయి)

అనంతరం మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. గత ప్రభుత్వం యాదగిరి గుట్ట మినహా మిగతా దేవాలయాలను నిర్లక్ష్యం చేసిందంటూ బీఆర్ఎస్ నేతలపై మండిపడ్డారు. తమ ప్రభుత్వం వచ్చాక రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. రూ. వంద కోట్లు దాటిన ఆలయాలను పాలక మండలి కిందకు తీసుకువస్తామని ఈ సందర్భంగా ఆమె ప్రకటించారు. అలాగే టెంపుల్ టూరిజం అభివృద్ధి కోసం కృషి చేస్తున్నామని చెప్పారు. అందులో భాగంగానే ఈ సరస్వతి పుష్కరాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ పుష్కరాల సందర్భంగా రూ. 35 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నామని వివరించారు. ఇక 17 అడుగుల సరస్వతి విగ్రహం ఏర్పాటు చేస్తామన్నారు. పుష్కరాలు జరిగే 12 రోజులపాటు కాశీ నుంచి వచ్చిన పండితులతో ప్రత్యేక హోమాలు, హారతి నిర్వహిస్తామని తెలిపారు.

# దేశంలోనే తొలిసారిగా తెలంగాణలో ఫైర్ ఫైటింగ్ రోబోలు

### ఫ్రాన్స్ నుంచి రూ. 6 కోట్లతో మూడు రోబోల కొనుగోలు.. అధిక ప్రమాదకర ప్రాంతాల్లో వినియోగించే వెసులుబాటు

**హైదరాబాద్, మహా:** దేశంలోనే మొట్టమొదటిసారిగా, అత్యంత ప్రమాదకరమైన అగ్నిప్రమాదాలను ఎదుర్కోవడానికి తెలంగాణ ప్రభుత్వం అధునాతన ఫైర్ ఫైటింగ్ రోబోలను అందుబాటులోకి తెచ్చింది. సిబ్బంది ప్రాణాలకు ముప్పు వాటిల్లే క్లిష్ట పరిస్థితుల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు ఈ రోబో యంత్రాలు ఎంతగానో ఉపయోగపడనున్నాయి. ప్రారంభ దశలో భాగంగా, ఫ్రాన్స్ నుంచి మూడు అత్యాధునిక రోబోలను అగ్నిమాపక శాఖ సమకూర్చుకుంది. ఒక్కో రోబో విలువ సుమారు రూ. 2 కోట్లు కాగా, మొత్తం రూ. 6 కోట్లను ఈ ప్రాజెక్టు కోసం వెచ్చించినట్లు సమాచారం. త్వరలోనే ఈ రోబోలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రానున్నాయి. వీటిని తొలుత హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతో పాటు, సమీపంలోని పారిశ్రామిక ప్రాంతాలు, బహుళ అంతస్తుల భవనాల్లో సంభవించే భారీ అగ్నిప్రమాదాల సహాయక చర్యల్లో వీటిని వినియోగించనున్నారు. ఈ రోబోల ప్రత్యేకత ఏమిటంటే, ఇవి దాదాపు 1000 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతను కూడా తట్టుకోగలవు. ఇందుకోసం వీటిని ప్రత్యేకమైన ఫైర్ రెసిస్టెంట్ మెటీరియల్‌తో తయారుచేశారు. ప్రతికూల పరిస్థితుల్లో, అధిక వేడిని గ్రహించినప్పుడు, తనంతట తానే చల్లబరుచుకునే వ్యవస్థ (సెల్ఫ్ కూలింగ్) కూడా ఇందులో ఉంది.



రిమోట్ కంట్రోల్ ద్వారా వీటిని సురక్షితమైన దూరం నుంచి ఆపరేట్ చేయవచ్చు. ముందు, వెనుక భాగాల్లో అమర్చిన కెమెరాలు, హీట్ సెన్సార్ల సహాయంతో దట్టమైన పొగలో కూడా లోపలి దృశ్యాలను, ఉష్ణోగ్రత తీవ్రతను ఆపరేటర్లు స్పష్టంగా గమనించవచ్చు. ఫైర్ టెండర్ లేదా సమీపంలోని హైడ్రెంట్లకు అనుసంధానించి, వీటి ద్వారా నీటిని లేదా ఫోమ్‌ను అధిక పీడనంతో వెదజల్లి మంటలను ఆర్పవచ్చు. మానవ ప్రమేయం అత్యంత ప్రమాదకరంగా మారే పరిస్థితుల్లో, ముఖ్యంగా తీవ్రమైన వేడి, భవనాలు కూలిపోయే ప్రమాదం ఉన్న ప్రదేశాలు, రసాయన పరిశ్రమల్లో సంభవించే ప్రమాదాల్లో ఈ రోబోలు కీలక పాత్ర పోషిస్తాయని అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. "గతంలో భారీ అగ్నిప్రమాదాల సమయంలో మా సిబ్బంది తీవ్ర గాయాలపాలైన సందర్భాలున్నాయి. అధిక ఉష్ణోగ్రత, దట్టమైన పొగ వల్ల సిబ్బంది లోపలికి వెళ్లలేని సమయాల్లో ఈ రోబోలను పంపి, అక్కడి పరిస్థితిని అంచనా వేయడంతో పాటు, ఫైర్ ఫైటింగ్ చేయవచ్చు" అని ఓ అధికారి వివరించారు. ప్రమాదాల్లో చిక్కుకుపోయిన వారిని గుర్తించేందుకు, వారిని సురక్షితంగా బయటకు తీసుకురావడానికి కూడా ఇవి దోహదపడతాయని ఆయన అన్నారు.

# స్వయంప్రతిపత్తికి కమిటీ

### తమిళనాడు సీఎం మరో సంచలన నిర్ణయం

**మహా:** గవర్నర్, రాష్ట్రపతి ఆమోదం లేకుండా 10బిల్లులను అమల్లోకి తెచ్చిన సీఎం ఎం.కే.స్టాలిన్ నేతృత్వంలోని తమిళనాడు ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. తమిళనాడు స్వయంప్రతిపత్తి పై సూచనలకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ నేతృత్వంలో ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. స్వయంప్రతిపత్తి కోసం తీసుకోవాల్సిన చర్యలను ఆ కమిటీ సిఫారసు చేయనుంది. ఈ మేరకు సీఎం స్టాలిన్ అసెంబ్లీలో ప్రకటన చేశారు. సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి కురియన్ జోసెఫ్ సారథ్యంలోని ఈ కమిటీలో మాజీ ఐఏఎస్ అధికారి అశోక్ వర్ధన్ శెట్టి, రాష్ట్ర ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు ఎం. నాగనాథన్ సభ్యులుగా ఉంటారు. ఈ కమిటీ రాష్ట్ర స్వయంప్రతిపత్తి



సాధనకు తీసుకోవాల్సిన చర్యలతో కూడిన సిఫార్సుల తుది నివేదికను ఇవ్వనుంది. రెండేళ్లలో ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది.



# 21న తెలంగాణ ఇంటర్ రిజల్ట్

- **పరీక్షలు రాసిన 9,96,971 మంది విద్యార్థులు**
- **వాట్సాప్ ద్వారా కూడా రిజల్ట్**

**మహా :** తెలంగాణలో ఇంటర్ పరీక్షల ఫలితాల కోసం విద్యార్థులు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే ఏపీ ఫలితాలు రిలీజైన నేపథ్యంలో తెలంగాణ రిజల్ట్ పై ఒత్తిడి పెరిగింది. రాష్ట్రవ్యాప్తంగా 9,96,971 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. ప్రస్తుతం పరీక్ష పత్రాల మూల్యాంకనం జరుగుతోంది. ఈసారి మూల్యాంకనంలో ప్రభుత్వం కొత్త విధానం అనుసరిస్తున్నారు. పరీక్షల ఫలితాలు విడుదలైన తరువాత ఫెయిల్ అయిన విద్యార్థుల ప్రశ్నాపత్రాల్ని మరోసారి వెరిఫై చేయనున్నారు. అలాగే ఎక్కడా ఎలాంటి తప్పులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మరో వారం రోజుల్లో మొత్తం వాల్యుయేషన్, మార్కుల డిజిటలైజేషన్ పూర్తి చేయనున్నారు. అయితే తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు ఏప్రిల్ 21న ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేస్తుంది. వాట్సప్ ద్వారా కూడా ఇంటర్ ఫలితాలు విడుదల చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

# ఈ ఏడాది వానలే వానలు

### రైతులకు పండుగే.. దంచికొట్టనున్న వర్షాలు

### సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం.. ఐఎండీ చల్లటి కబురు

**మహా:** భారత వాతావరణ విభాగం (ఐఎండీ) మంగళవారం చల్లటి కబురు చెప్పింది. మన దేశంలో ఈ ఏడాది వర్షాకాలంలో సాధారణం కంటే ఎక్కువే వర్షపాతం నమోదవుతుందని పేర్కొంటూ అంచనాలను విడుదల చేసింది. ఈదఫా మొత్తం వర్షాకాలం సీజన్‌లో 'ఎల్ నినో' తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. మంగళవారం దిల్లీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వివరాలను ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. "జూన్ నుంచి సెప్టెంబరు వరకు నాలుగు నెలల పాటు వర్షాకాలం ఉంటుంది. ఈ వ్యవధిలో సాధారణం కంటే ఎక్కువే వర్షాలు కురిసే అవకాశం ఉంది. దీర్ఘకాలిక వర్షపాత సగటు 87 సెంటీమీటర్లు. ఇందులో దాదాపు 105 శాతం మేర సగటు వర్షపాతం ఈసారి వానాకాలం సీజన్‌లో కురవొచ్చు" అని ఆయన తెలిపారు. "ఎల్ నినో తరహా వాతావరణ పరిస్థితులు ఏర్పడితే వర్షాకాలంలో సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడతాయి. ఈసారి భారత్‌లో ఆ తరహా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు కనిపించడం లేదు" అని మృత్యుంజయ్ మోహపాత్ర చెప్పారు.

**జూన్ వరకు వడగాలులు**

ఇప్పటికే దేశంలోని చాలా ఉత్తరాది రాష్ట్రాల్లో వడగాలులు దడ పుట్టిస్తున్నాయి. వాటి వల్ల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఈ నెల నుంచి జూన్ వరకు వడగాలుల తీవ్రత క్రమంగా పెరిగే అవకాశం ఉందని ఐఎండీ నిపుణులు అంటున్నారు. దీనివల్ల ప్రభావిత ప్రాంతాల్లోని విద్యుత్ గ్రిడ్‌ల పనితీరుకు ఆటంకం కలగొచ్చు. నీటి కొరత సమస్య ఏర్పడొచ్చు. భారత వ్యవసాయ రంగానికి వర్షపాతమే ప్రధాన ఆధారం.

## రైతన్నలకు పండుగ

నేటికీ భారత్‌లోని దాదాపు 42.3 శాతం మంది జనాభాకు ప్రధాన జీవనాధారం వ్యవసాయ రంగమే. మనదేశ స్థూల దేశీయ ఉత్పత్తి (జీడీపీ)లో 18.2 శాతం వాటా వ్యవసాయ రంగం నుంచే సమకూరుతోంది. దేశంలోని పంట సాగు భూముల్లో దాదాపు 52 శాతం వర్షా ధార ప్రాంతాల్లోనే ఉన్నాయి. వర్షా లు కురిస్తే రిజర్వాయర్లు నిండుతాయి. వాటి నుంచే ప్రజలకు తాగునీటిని సప్లై చేయడంతో పాటు విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్లకు జలాలను పంపిణీ చేస్తారు. అందుకే సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం కురుస్తుంది అనేది రైతన్నలకు, దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద శుభవార్త. ఆందోళనకర అంశం ఏమిటంటే, మన దేశంలో ఏటా వర్షా కాలం(నాలుగు నెలల కాలం)లో వర్షా లు కురిసే రోజులు క్రమంగా తగ్గుతున్నాయి. ఇక ఇదే సమయంలో అతి తక్కువ రోజుల్లో అతిభారీ వర్షా లు కురిసే ఘటనలు పెరుగుతున్నాయి. ఫలితంగా వరద బీభత్సం ఏర్పడి ఎంతో నష్టం వాటిల్లుతోంది. వాతావరణ మార్పుల వల్లే ఈ వైపరీత్యాలు జరుగుతున్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.



# సీఎంకు రాజాసింగ్ థ్యాంక్స్

### జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన రేవంత్

**హైదరాబాద్, మహా:** బీజేపీ గోషామహల్ నియోజకవర్గ ఎమ్మెల్యే రాజాసింగ్ కు సీఎం రేవంత్ రెడ్డి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సేవలో నిమగ్నమై రాష్ట్రాభివృద్ధికి, ప్రజా పాలనలో భాగస్వామ్యం కావడానికి భగవంతుడు మీకు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని లేఖలో పేర్కొన్నారు. కాగా సీఎంకు రాజాసింగ్ ధన్యవాదాలు తెలిపారు. కొందరు పార్టీ పెద్దలు చెప్పకపోయినా, ముఖ్యమంత్రి గుర్తుపెట్టుకుని జన్మదిన శుభాకాంక్షలు చెప్పారని పేర్కొన్నాడు.

# ఎంఐఎం మా ప్రధాన శత్రువు

### కాంగ్రెస్, బీఆర్ఎస్‌లకు బిగ్ బాస్ ఓవైసీ

### రేవంత్ ప్రభుత్వం పూర్తికాలం అధికారంలో ఉండాలి

### మేం ఏ ప్రభుత్వాన్ని కూల్చం.. త్వరలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక

### హైదరాబాద్ అభివృద్ధి జరగకూడదని అనుకుంటానా?

### త్వరలో నితిన్ గడ్కరీతో ప్రారంభోత్సవాలు.. మీడియాతో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**హైదరాబాద్, మహా:** తెలంగాణలో భూముల అమ్మకాల ద్వారా పరిపాలన చేయాలని చూస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మద్యం, భూములు అమ్మడం ద్వారా నిధులు రాబట్టి పరిపాలన చేయాలని రేవంత్ ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. ఇంట్లో ఉన్న చెట్టు కొట్టాలన్న జీహెచ్ఎంసీలో పర్మిషన్ తీసుకోవాలని.. అలాంటి హెచ్‌సీయూలో చెట్లను ఎలా కొట్టారని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వం కన్జర్వేషన్ యాక్ట్‌ను ఉల్లంగించిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏ రాష్ట్రంలోనూ భూములు అమ్మలేదని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్నిక త్వరలో ఉంటుందని.. ఈ విషయంలో మీడియాకు ఎక్కువ ఆతృత ఉందన్నారు. తమకు , తమ పార్టీ కార్యక్రమాలు అన్ని సమగ్రంగానే జరుగుతున్నాయని కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

**సౌత్‌లో బలపడుతాం**

ఏఐడీఎంకేతో గతంలో బీజేపీకి పొత్తు ఉండేదని.. ఇప్పుడు దాని పునరుద్ధరణ జరిగిందని కిషన్‌రెడ్డి గుర్తుచేశారు. అన్నామలైకి జాతీయ స్థాయిలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ అవకాశం ఇస్తారని అన్నారు. నియోజకవర్గ పునర్విభజనపై మోదీ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. బీజేపీకి సౌత్‌లో బలపడాలని ఉంటుంది కదా అని అన్నారు. తాము ఎందుకు సౌత్‌కు వ్యతిరేకంగా చర్యలు తీసుకుంటామని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వ రంగాల సంస్థలను తాము బలోపేతం చేస్తున్నామని అన్నారు. బీఎస్ఎన్ఎల్, ఎల్ఐసీ , బ్యాంకింగ్ రంగాలను లాభాల్లోకి తీసుకువచ్చామని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం కూలిపోతే తమకు ఇప్పటికిప్పుడు ఏం వస్తోందని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు సరైన తీర్పు ఇస్తారని చెప్పారు. గుజరాత్ వ్యాపారులకు ఏం పనిలేదా... వారు ఎందుకు రేవంత్ ప్రభుత్వాన్ని కులుస్తారని ప్రశ్నించారు. బీసీల రిజర్వేషన్ పెంచాలని



కాంగ్రెస్ డిమాండ్ చేస్తే బీజేపీ ఏ నిర్ణయం తీసుకోదని అన్నారు. బీజేపీ స్వతంత్ర ఆలోచనా చేస్తుందని.. తాము ఎప్పుడు నిర్ణయం తీసుకోవాలో అప్పుడు తీసుకుంటామని స్పష్టం చేశారు. వక్ఫ్‌చట్టన్ని వ్యతిరేకిస్తున్నారంటే భూ బకాసురులకు వత్తాసు పలకడమేనని కిషన్‌రెడ్డి చెప్పారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో తాము గెలుస్తామనే నమ్మకం ఉందని ధీమా వ్యక్తం చేశారు. ఓటర్లు ఏ పార్టీ వారైనా కలుస్తామని.. వారిని తమకు ఓటు వేయమని అడుగుతామని చెప్పారు. పాత బస్తీల్లో హిందువుల కాలనీలు స్లోగా ఖాళీ అవుతున్నాయని కిషన్‌రెడ్డి అన్నారు.

**అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా**

హైదరాబాద్ అభివృద్ధి కిషన్‌రెడ్డికి ఇష్టం లేదనే మాటలు చిల్లర మాటలని ధ్వజమెత్తారు. ఎవరైనా అభివృద్ధి జరగకూడదని అనుకుంటారా అని ప్రశ్నించారు. రాజకీయంగా మాట్లాడే మాటలకు తాను ఏం సమాధానం చెబుతానని నిలదీశారు. అంబర్‌పేట, బీహెచ్ఈఎల్, శంషాబాద్ విమానాశ్రయం ఫై ఓవర్లు తాను కేంద్రమంత్రిగా ఉండగానే పూర్తి అయ్యాయని గుర్తుచేశారు. త్వరలో నితిన్ గడ్కరీతో వీటిని ప్రారంభిస్తామని, మరికొన్ని నేషనల్ హైవేస్‌కు శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. దేశం మొత్తం మీద ఎంఐఎంకు ఒక స్టాండ్ ఉందని, తెలంగాణకు మరో స్టాండ్ ఉంటుందని విమర్శించారు.

ROBOTICS TECHNOLOGIES
WWW.ROBOTICSTECHNO.COM

WWW.ROBOTICSTECHNO.COM

# URGENT JOB OPENINGS FOR
## HUMAN RESOURCES (HR) SPECIALISTS

**FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL**

**SALARY** : **RS. 14,000/- PER MONTH**
**VERY LIMITED HOSTEL VACANCIES**

**QUALIFICATION** : **BACHELORS**

**EXPERIENCE** : **FRESHERS**

- FREE HOSTEL ACCOMMODATION NEARBY OFFICE
- FREE FULLY AIR-CONDITIONED (AC) WOMEN'S HOSTEL
- SALARY HIKE: AFTER COMPLETING 6 MONTHS
- HR SPECIAL INCENTIVES & BONUSES
- FREE WI-FI, TV & QUALITY FOOD IN THE HOSTEL
- WORKING DAYS: MONDAY TO FRIDAY (US TIMINGS) ONSITE
- WEEK-OFFS: SATURDAY & SUNDAY
- JOB LOCATION: BANJARA HILLS, HYDERABAD
- EXCELLENT ENGLISH COMMUNICATION REQUIRED



**INDIA BRANCH**
43/A/1, RD NO. 12, UNION BANK ATM LANE MLA COLONY, BANJARA HILLS HYDERABAD-34

**TEXAS BRANCH**
423 W WHEATLAND RD, SUITE 103A, DUNCANVILLE
TEXAS 75116-4605. UNITED STATES

**VERMONT BRANCH**
69 ALLEN ST RUTLAND
VERMONT 05701, UNITED STATES

**OKLAHOMA BRANCH**
322 N 3RD AVE, DURANT, OKLAHOMA 74701, UNITED STATES

**NEBRASKA BRANCH**
639 5 LOCUST ST, GRAND ISLAND
NEBRASKA 68801, UNITED STATES

**INTERVIEWS TIMINGS**
**11 AM TO 1 PM**

**HR RECRUITER PHONE**
**95159 79925**

**OFFICE PHONE:**
**99085 31646, 80196 01108**

## INTERVIEWS ADDRESS
43/A/1, RD NO. 12 UNION BANK ATM LANE, MLA COLONY BANJARA HILLS, HYDERABAD - 34

# కుల వివక్ష పై పోరాటం చేసిన గొప్ప యోధుడు

### కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్



**రంగారెడ్డి జిల్లా, మహా:** యాచారం మండలం మల్కీజ్ గూడా గ్రామంలో సోమవారం వరికుప్పల సుధాకర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన అంటరానితనం కుల వివక్ష పై, అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు, ప్రపంచ మేధావి భారత రత్న, భారత రాజ్యాంగ నిర్మాత రూపకర్త బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొనియాడారు. డా బిఆర్ అంబేద్కర్ 134 జయంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, గ్రామా మాజీ ప్రజాప్రతినిధులు, అంబేద్కర్ కమిటీ సభ్యులు, యువకులతో కలసి ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.

# మే 14న మిస్ వరల్డ్ టీం రామప్పకు రాక

- సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేయాలి
- జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



**ములుగు, మహా :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించేందుకు మిస్ వరల్డ్ టీం మే 14న రాబోతోందని, ఆఫీసర్లు సమన్వయంతో ఏర్పాట్లు పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లో ఎస్పీ డాక్టర్ శబరిష్, అదనపు కలెక్టర్లు మహేందర్ జీ, సంపత్ రావులతో కలిసి కలెక్టర్ రామప్పలో ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 14న ప్రపంచ సుందరి పోటీలలో పాల్గొననున్న పలు దేశాలకు చెందిన మహిళలు జిల్లాలోని పర్యాటక ప్రాంతమైన ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్పను సందర్శించనున్నారని, ఈ నేపథ్యంలో నేషనల్ హైవే లోని రోడ్డు పనులు మహమ్మద్ గౌస్ పల్లి నుంచి జంగాలపల్లి వరకు, జంగాలపల్లి నుంచి రామప్ప టెంపుల్ వరకు ఆర్ అండ్ బి రోడ్డు, రామప్ప దేవాలయం నుంచి హరిత హోటల్ వరకు పంచాయతీ రాజ్ రోడ్డను ఇంజనీరింగ్ అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి మరమ్మత్తు పనులను చేపట్టాలని, ఈనెల 30వ తేదీ వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. పాలంపేటలోని రామప్ప దేవాలయం స్వాగత ఆర్చ్ పెయింటింగ్ వేసి సుందరీకరించాలని డీపీవోకు సూచించారు. హరిత కాటేజ్ లకు సైతం పెయింటింగ్ వేయాలని, ఈ పర్యటనకు సంబంధించి అధికారులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేయాలని టూరిజం అధికారులకు సూచించారు. సంబంధిత శాఖల అధికారులు ఈ పర్యటనకు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు ఫోటోలను వాట్సప్ గ్రూప్ లలో పోస్ట్ చేయాలని, త్వరలో ఫీల్డ్ విజిట్ చేస్తానని, ప్రపంచ దేశాల పర్యాటకులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. సమన్వయంతో అధికారులు ఇట్టి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డీఎస్పీ రవీందర్, పురావస్తు శాఖ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు

# రూ. 20.19 కోట్లు విడుదల

### రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, మహా: బేస్‌మెంట్ పూర్తి చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు రూ. 20.19 కోట్ల రూపాయిలను నేరుగా వారి బ్యాంకు ఖాతాలలో జమచేయడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మొదటి విడతలో పైలట్ ప్రాజెక్ట్ కింద మంజూరు చేసిన 70,122 ఇండ్లలో బేస్ మెంట్ పూర్తి చేసుకున్న 2019 మందికి లక్ష రూపాయిల చొప్పున రూ. 20.19 కోట్ల రూపాయిలను విడుదల చేశామని మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి తెలిపారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నాకూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఆటంకం ఏర్పడకుండా నిధులు విడుదల చేస్తామన్నారు. ఇండ్ల గ్రౌండింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని ,గ్రౌండింగ్ అయిన ఇండ్ల నిర్మాణ పనులను మరింత వేగవంతం చేస్తున్నామని ఇప్పటికి 13,500 ఇండ్లు గ్రౌండింగ్ అయ్యాయని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిగారు 12 మంది లబ్దిదారులకు మంగళవారం నాడు లాంఛనంగా లక్ష రూపాయిల చొప్పున చెక్కులను అందజేశారని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయానికి తావులేకుండా నాలుగు విడతల్లో లబ్దిదారులకు నేరుగా వారి ఖాతాలోనే జమచేస్తామని తెలిపారు. నిర్మాణం పూర్తైన వెంటనే బేస్ మెంట్ పూర్తైన తర్వాత లక్ష రూపాయిలు, గోడలు పూర్తైన తర్వాత 1.25 లక్షల రూపాయిలు, శ్లాబ్ పూర్తిచేసుకున్న తర్వాత 1.75 లక్షల రూపాయిలు, ఇల్లు పూర్తైన తర్వాత మిగిలిన లక్ష రూపాయిలు విడుదల చేస్తామని వివరించారు. బేస్‌మెంట్ గాని గోడలు గాని శ్లాబ్‌గాని నిర్మాణం పూర్తిచేసుకుంటే అధికారుల కోసం ఎదురుచూడకుండా లబ్దిదారులే ఫోటో తీసి మొబైల్ యాప్‌లో అప్‌లోడ్ చేసినా కూడా డబ్బులు లబ్దిదారుల ఖాతాలో జమ చేస్తామని తెలిపారు. కనీసం 400 ఎస్ ఎఫ్ టి కి తగ్గకుండా 600 ఎస్ ఎఫ్‌టీకి మించకుండా లబ్దిదారులు ఇంటిని నిర్మించుకోవాలని సూచించారు. అర్హులైన ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం చేయడం, అధికారులకు , ప్రజాప్రతినిధులకు సమన్వయం ఉండేలా ప్రతి నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమిస్తున్నామని తెలిపారు.

# అన్నదానం మహాదానం



**హుజూర్ నగర్, మహా:** హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో 1వ వార్డ్ దద్దనాల చెరువు ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ పక్కన గుమ్మడెల్లి లక్ష్మీ, గున్నగోపుల లక్ష్మీ ఆధ్వర్యంలో వారే వ్యవస్థాపకులుగా రూపొందించిన మాతృ శ్రీ ఛారిటబుల్ ట్రస్ట్'లో వృద్ధ దంపతులకు, అనాధ పిల్లలకు ఆశ్రయం కల్పిస్తూ మంచి ఆహారంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో అన్ని సదుపాయాలతో నిత్యం వారి బాగోగులు చూసుకొనుటకు ఆశ్రమం ఏర్పాటు చేయడం జరిగినది. ఇట్టి ఆశ్రమంలో మంగళవారం ఐ ఎన్ టి యు సి మండల అధ్యక్షులు మేళ్లచెరువు మొక్కంటి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. అన్నదాన కార్యక్రమలో పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యడవెల్లి వీరబాబు, ఒకటవ వార్డ్ ఇంఛార్జ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ అనీఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కస్తాల సైదులు, యువ నాయకులు కస్తాల దిల్, కుక్కడపు వీరబాబు వారితో కలిసి సహపంతి భోజనం చేశారు. కార్యక్రమంలో భాగంగా దాతలు, అతిధులు, వ్యవస్థాపకులు లక్ష్మీ లు మాట్లాడుతూ వృద్ధ దంపతులకు, అనాధ పిల్లలకు సాయం చేయుటకు ముందుకు వచ్చే దాతలు ముందుగా ఆశ్రమాన్ని సందర్శించి, పరిశీలించి అవసరమగు సదుపాయాల్ని ఆర్థికంగా కానీ వస్తు రూపంలో కానీ అందజేయగలరని అదేవిధంగా, మీ కుటుంబ సభ్యుల వివాహ మరియు పుట్టినరోజు వేడుకలు అందుబాటుని బట్టి వృద్ధ దంపతులతో, అనాధ పిల్లలతో కలిసి సంతోషంగా జరుపుకోవాల్సిందిగా కోరారు. ఎవరైనా దాతలు ఈ ట్రస్ట్ కి సహాయం చేయదలచిన సహృదయులు ఈ సెల్ నెంబర్ 9505905484 కు సంప్రదించాలని తెలిపారు.

# మహిళల ఆర్థికాభివృద్ధికి డైయిరీల ఏర్పాటు



**వరంగల్, మహా:** బల్దియా పరిధిలోని 16, 17 డివిజన్లో ఎస్ టి పి ల ఏర్పాటుకు వెంటనే స్థల సేకరణ చేయాలని నగర మేయర్ గుండు సుధారాణి, కమిషనర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి పరకాల నియోజకవర్గం లో అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యే సమీక్షించారు. ముఖ్యమంత్రి ఆలోచన మేరకు గ్రామీణ, పట్టణప్రాంత మహిళలను పారిశ్రామికవేత్తలుగా కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా డైయిరీలు ఏర్పాటు చేస్తున్నట్లు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. మంగళవారం జిడబ్ల్యుఎంసి ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, బల్దియా కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడేలతో కలసి సంబంధిత శాఖల అధికారులతో పాల డైయిరి ఏర్పాటు, మార్కెటింగ్, కుట్టు మిషన్ల కేంద్రం ఏర్పాటు, పరకాల నియోజకవర్గం లోని బల్దియా పరిధిలో గల 15, 16 ,17 డివిజన్లో అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు పలు సూచనలు చేశారు.

## ఎంపీడీవో కు కీబోర్డు ప్లేలో

# గిన్నిస్ బుక్ వరల్డ్ రికార్డ్



**కాటారం , మహా :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల పరిషత్ అధికారి యు సుభాష్ చంద్రబోస్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించారు. సంగీతంలో కీబోర్డు ద్వారా హల్లెల్ మ్యూజిక్ స్కూల్ బృందంతో డైరెక్టర్ ఆగస్టైన్ ప్రోత్సాహంతో ఈ రికార్డు సాధించారు, సంగీతం అంటే ఆయనకున్న మక్కువకి హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా పాస్టర్ ఆగస్టైన్ ప్రోత్సాహం తోడవడంతో ఆయన ఈ రికార్డు సాధించానన్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ద్వారా ప్రపంచ స్థాయిలో జరిగిన మ్యూజిక్ ప్రదర్శనలో కీబోర్డు వాయిస్తున్న సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ఏడాది పాటు ఆన్లైన్లో శిక్షణ పొందారు. డిసెంబర్ 1 వ తేదీన 2024 న ఈ ఈవెంట్ జరగగా ఈ నెల 14 తేదీన హైదరాబాదు లో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ప్రతినిధుల సమక్షంలో అగస్టైన్ చేతుల మీదుగా మెడల్ అందుకున్నారు.

## పిసిసి డెలిగేట్స్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్ష్మారెడ్డికి

### ఆత్మీయ సన్మానం



**హుజూర్ నగర్, మహా:** సూర్యాపేట జిల్లా రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిల ఆదేశానుసారం వారి నాయకత్వంలో కోదాడ పట్టణ వాస్తవ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలిగేట్స్ లక్ష్మీనారాయణ రెడ్డి కోదాడ నియోజకవర్గ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన శుభ సందర్భంగా వారికి హుజూర్ నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల ఆత్మీయ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి, హాశీష్ ఆయిల్ తో

# పట్టుబడిన నిందితులు



**హన్మకొండ, మహా:** హన్మకొండ ఎస్. ఐ. పరుశురాములు రెడ్డి కాలనీ ప్రాంతంలో పెట్రోలింగ్ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు కలిసి ఒక్క ఆటో, బండితో ఉండి పోలీస్ వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నం చేయగా వారిని అదుపులోకి తీసుకొని విచారించగా వారు పేరు: 1) కోటగిరి సాయి వినయ, తండ్రి: శ్రీనివాస్, నివాసం సుధా నగర్, హన్మకొండ, ప్రస్తుతం రెడ్డి కాలనీ హన్మకొండ అని ఇతను 2023 సంవత్సరంలో తన స్నేహితుడు వరుణ్ తో ఆంధ్ర మారేడుమిల్లి టూర్ కి వెళ్లి గంజాయి తీసుకొని తిరిగి వస్తుండగా డొంకరాయి పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేసి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపగా జైల్ లో లావుడియా రవీందర్, నివాసం ములుగు పరిచయం అయి తాను గంజాయి అమ్ముతుంటానని తన ఫోన్ నెంబర్ ఇచ్చాడని, అలాగే గణేష్ నిమజ్జనం జరుగుతున్నపుడు గొడవ కాగా హన్మకొండ పోలీస్ స్టేషన్‌లో హత్యాయత్నం కేసు కూడా నమోదు కాగా ఖమ్మం సెంట్రల్ జైలుకు పంపగా అప్పుడు జైలులో హరి, కబీర్ సింగ్ అనే నిందితులు పరిచయం కాగా వీరు సాయి ఫోన్ నెంబర్ తీసుకున్నారు. అందజా మూడు వారాలక్రితం హరి, సాయికి ఫోన్ చేసి, తన దగ్గర గంజాయి నుండి తీసిన ఆశిష్ ఆయిల్ ఉంది దీనిని సిగారెట్స్ కు పూసి త్రాగాలి కిక్కు బాగా ఉంటుంది అని చెప్పినాడు ఇది కిలో 12,50,000/రూపాయలు ఉంటుందని చెప్పి, హరి సోదరుడు రామూర్తి హాశీష్ ఆయిల్ ను వరంగల్ రైల్వే స్టేషన్ లో ఇచ్చి వెళ్ళగా సాయి ఇంట్లో పెట్టినాడు, 10 రోజుల క్రితం 2) లావుడియా రవీందర్, 3) గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటోలో ఒక్క లాగేజ్ బ్యాగును 12 కిలోల ఎండు గంజాయి తీసుకొని సాయికి ఇవ్వగా ఇంట్లో దాచి పెట్టినాడు. ఇందులో నుండి 2.కిలోల గంజాయి ని కుశాల్, హరీష్, జై సింహ,లకు అమ్మి, మిగతాది సాయి ఇంట్లో దాచి పెట్టినాడు. తర్వాత సాయి రవీందర్ కి ఫోన్ చేసి తన దగ్గర ఉన్న ఆశిష్ ఆయిల్ ఉందని చెప్పి ఎవరికైనా అమ్ముదామని తెలుపగా మంగళవారం రవీందర్, గుగులోత్ హరిసింగ్ రవీందర్ ఆటో లో సాయి ఇంటికి రాగా సాయి బైక్ పైన తన దగ్గర ఉన్న గంజాయి లాగేజ్ బ్యాగ్ పెట్టుకొని, ఆశిష్ ఆయిల్ ని స్టీల్ డబ్బా రవీందర్, హరి కి ఇవ్వగా వాళ్ళు రవీందర్ ఆటో లో ఇక్కడికి వచ్చి హైదరాబాద్ కి ఎలా వెళ్ళాలా అని ఆలోచిస్తుండగా పోలీసు వారు చాకచక్యంతో పట్టుకున్నారు.




# భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం కంది శ్రీనివాస రెడ్డి

### పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో ర్యాలీలు



**ఆదిలాబాద్, మహా:** భారత రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ జైబాపు జై భీం జై సంవిధాన్ కార్యక్రమాన్ని తీసుకువచ్చిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. పార్టీ ఆదేశాల ప్రకారం మండల కేంద్రాలలో భారత రాజ్యాంగ పరిరక్షణ ర్యాలీ చేపడుతున్నామని తెలిపారుఈ సందర్భగా మావల మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో కలిసి గ్రామంలో రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు.పేదలు బడుగు బలహీన వర్గాలు అనుభవించే రిజర్వేషన్లు తొలగించేందుకు కేంద్రం కుట్ర చేస్తుందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ గొప్పతనం తెలిపేందుకు జై బాపు, కేంద్ర హోంమంత్రి నిండు లోక్ సభలో రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బీఆర్ అండేద్కర్ ను అవమానించేలా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జై భీం రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ నినాదాలు ఎత్తుకున్నట్టు తెలిపారు. ఓవైపు కేంద్రంలోని బీజేపీ కుట్రలను ఎండగడుతూనే మరోవైపు తెలంగాణ లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడం జరుగుతుందన్నారు. అనంతరం భోరజ్ మండల కేంద్రంలో జరిగిన ర్యాలీ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మావల మండల కేంద్ర ప్రజలు పాల్గొన్నారు.

# మహాత్మా గాంధీ అడుగుజాడలో నడుస్తాం

- నేటి యువతకు ఆయన ఆశయాలు ఆదర్శం
- రాజ్యాంగాన్ని అవమానపరిచిన వారికి తగిన బుద్ధి చెప్తా



**రంగా రెడ్డి జిల్లా, మహా:** జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అభియాన్ అనే కాంగ్రెస్ నినాదంతో బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అల్మాస్ గూడలో కార్యక్రమం నిర్వహించారు. సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టీపిసిసి ప్రధాన కార్యదర్శి, బడంగ్ పేట్ కార్పొరేషన్ మాజీ మేయర్ చిగురింత పారిజాత అన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... అఖండ భారతావనికి స్వతంత్రాన్ని సాధించి పెట్టిన మహనీయుడు మహాత్మా గాంధీ అడుగుజాడలో నడుస్తూ భావితరాలకు బాసటగా నిలుస్తామని ఆమె అన్నారు. భారత దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంతో అసమానతలు తొలగించి, సమాజంలో మిత్రులందరికీ సమాన హక్కులను కల్పించడం జరిగిందన్నారు. ఈ యొక్క స్ఫూర్తి తో కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళుతుందని ఆమె గుర్తు చేశారు. దేశ పార్లమెంటు సాక్షిగా భారత రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజెపి పార్టీకి నాయకులకు త్వరలో ప్రజలు తగిన బుద్ధి చెప్తారని ఆమె అన్నారు. కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన సన్న బియ్యం పంపిణీ పథకాన్నికి ప్రజల నుండి విశేషమైన స్పందన వస్తుందని ఆనందం వ్యక్తం చేశారు. దేశంలోని బడుగు బలహీన అణగారిన వర్గాలకు ఆశాజ్యోతిని అందించిన మన రాజ్యాంగాన్ని కాపాడాలనే ఉద్దేశంతో దేశమంతటా ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తుందని గడ్డి అన్నారం ఫ్రూట్ మార్కెట్ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి తెలిపారు. బీజెపి భారత రాజ్యాంగాన్ని అవమానించే విధంగా ప్రవర్తిస్తున్న తీరు సరైనది కాదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ చైర్పర్సన్ తీగల అనిత రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికడదాం

# వ్యవసాయ రంగానికి తోడ్పడుదాం

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్, మహా:** నకిలీ విత్తనాలను అధికారుల సమన్వయంతో అరికడుతామని, రైతులు నష్టపోకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. మంగళవారం వరంగల్ నగరం శివనగర్ లోని శ్రీ సాయి కన్వెన్షన్ హాల్ లో విత్తనాలు, ఎరువుల, క్రిమిసంహారక మందుల కంపెనీ ప్రతినిధులు, డీలర్లతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో డిసిపి అంకిత్ కుమార్, జిల్లా వ్యవసాయాదికారి అనురాధ లతో కలిసి కలెక్టర్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నకిలీ, కాలం చెల్లిన విత్తనాలు, నిషేధిత పురుగుల మందు అమ్మితే సహించేది లేదన్నారు. పీడీయాక్టు నమోదుతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు, పురుగుల మందు అమ్మకుండా వ్యవసాయాధికారులు నిత్యం పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నడుచుకోవాలని చెప్పారు. ప్రతి షాపు ముందు ఎరువులు, విత్తనాల ధరల పట్టిక వివరాలను ఉంచాలన్నారు. డీలర్ షాపు లైసెన్సు వివరాలను ప్రదర్శించాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే విత్తనాలు, ఎరువులను విక్రయించాలన్నారు. నకిలీ విత్తనాలు రవాణా, విక్రయాలను అరికట్టేందుకు వ్యవసాయ విత్తన కార్పొరేషన్ చర్యలు చేపడుతామని, విత్తన డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను, ఎరువులను విక్రయించాలని చెప్పారు. రైతులు కొనుగోలు చేసిన విత్తనాలకు సంబందించిన రశీదును తీసుకోవాలన్నారు. నకిలీ విత్తనాలు విక్రయాల వల్ల రైతులు నష్ట పోయినట్లయితే డీలర్లు, సంబంధిత కంపెనీ యజమానులపై చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. విత్తనాలు, ఎరువుల నిలువల వివరాలను రోజు వారిగా రిజిస్టర్‌లో పొందు పర్చాలన్నారు. రైతులు విత్తనాలు ఖాళీ సంచులను పంట కాలం పూర్తయే వరకు భద్రపర్చుకోవాలని, ఒక వేళ రైతు నష్ట పోయినట్లయితే ఆయా కంపెనీ నుంచి నష్ట పరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రెవెన్యూ, వ్యవసాయ శాఖలు, పోలీసు, టాస్క్‌ఫోర్స్ అధికారులు సమన్వయంతో జిల్లాలో నకిలీ విత్తనాల రవాణా, విక్రయాలను అరికట్టాలని తెలిపారు.

## రెండవ రోజుకు చేరిన తూర్పు

# జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలు

### సంఘీభావం తెలిపిన ప్రజాప్రతినిధులు, విద్యార్థి సంఘాలు

**వరంగల్, మహా:** వరంగల్ తూర్పు నియోజకవర్గం 12 డివిజన్ లో నిర్మించిన రెండు పడకల గదులను వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని గత రెండు రోజులుగా రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం శ్రీ భద్రకాళి దేవీస్థానం లో జర్నలిస్టులు అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి మంత్రి కొండా సురేఖ మనసు కరగాలని వినతి పత్రం సమర్పించి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా తూర్పు లో కొనసాగుతున్న దీక్షలకు మద్దతుగా పలువురు జిల్లా, రాష్ట్ర, రాజకీయ నాయకుల తో పాటు విద్యార్థి సంఘాలు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల దీక్షకు మద్దతుగా వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు తో కలిసి జిల్లా నాయకులు తదితరులు సంఘీభావం తెలిపారు.



**పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్**

పి డి ఎస్ యు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశాయిపేట టౌన్షిప్ దగ్గరలో పాత్రికేయుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారికి పూర్తి సంఘీభావం తెలపడం జరిగింది. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్ కుమార్ మాట్లాడుతూ దేశాయిపేట టౌన్షిప్ సమీపంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ గృహాలను తూర్పు నియోజకవర్గం జర్నలిస్టులకు కేటాయించాలని కోరారు. జర్నలిస్టులు అనేక ఇబ్బందులతో వారి జీవితాలను జీవిస్తున్నారని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులకు వారి మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చిందని అధికారంలోకి రాగానే జర్నలిస్టులకు హెల్త్ కార్డులు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , ఉచిత బస్సు పాసులు కల్పిస్తామని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత జర్నలిస్టును సర్కారు గుర్తించడం లేదని, గత ప్రభుత్వం వారికి కేటాయించిన రెండు పడకల గృహాలను వారికి ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని తక్షణమే జర్నలిస్ట్ సంఘ నాయకులతో చర్చలు జరిపి అర్హులైన జర్నలిస్ట్ మిత్రులందరికీ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయాలని కోరారు. వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల దీక్షకు మద్దతు తెలిపిన వరంగల్ జిల్లా అధికార పార్టీ కాంగ్రెస్ నాయకులు రాజనాల శ్రీహరి దీక్షలో పాల్గొని తన సంఘీభావం తెలిపారు.

**మద్దతు తెలిపిన డాక్టర్ హరిరమాదేవి**

తదనంతరం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు డాక్టర్ హరి రమాదేవి కూడా దీక్షలో పాల్గొని తూర్పు వర్కింగ్ జర్నలిస్టులకు సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలు కావస్తున్న ఇప్పటివరకు గతంలో నిర్మించిన రెండు పడకల గదులను జర్నలిస్టులకు కేటాయించకపోవడం దురదృష్టకరమని తక్షణమే తూర్పు జర్నలిస్టులకు కేటాయించాలని ఆమె కోరారు.



# పోషణ పక్వాడ వారోత్సవాలపై అవగాహన

**కాటారం , మహా :** పోషకాహార పదార్థాలు చిరుధాన్యాలతో గర్భిణీలు, చిన్నారులకు మేలు జరుగుతుందని ఐసిడిఎస్ మహాదేవపూర్ సిడిపిఓ రాధిక అన్నారు. మండల స్థాయిలో పోషణ పక్వాడ వారోత్సవాల సమావేశాన్ని మంగళవారం అయ్యప్ప ఫంక్షన్ హాల్లో సిడిపిఓ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో 5 గురు గర్భిణి స్త్రీ ల కి సీమంతం, 6 నెలలు నిండిన పిల్లలకి అన్న ప్రాసన, 3 సం పిల్లలకి అక్షర భ్యాసం చేయించారు. రక్తహీనత, గర్భిణి స్త్రీ తీసుకోవల్సిన జాగ్రత్తలు,వెయ్యి రోజుల ప్రాముఖ్యత ,హ్యాండ్ వాష్ ,అనుబంద ఆహారం,ఐరన్, కాల్షియం మాత్ర ల ప్రాముఖ్యత,ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, పాలు, గ్రుడ్లు తినడం వల్ల పొందే లాభాల గురించి అవగాహన కల్పించారు. గంగారం, కాటారం సెక్టార్ల పరిధిలో గల అంగన్వాడీ కేంద్రాల టీచర్లు, ఆయాలు , గర్భిణీలు, బాలింతలు,తల్లులు, కిశోర బాలికలు, పిల్లలు పాల్గొన్నారు. ముఖ్య అతిధులుగా హెల్త్ డిపార్ట్ మెంట్ నుండి డాక్టర్ మౌనిక , సి హెచ్ ఓ నిర్మల, ఎం పి ఓ రామ స్వామి , ఎన్ జి ఓ కో ఆర్డినేటర్ సమ్మయ్య , పోషణ అభియాన్ స్వప్న, సూపర్ వైజర్స్ వీణ, శివరాణి, భాగ్యలక్ష్మి, నాగరాణి , మేడిపల్లి సెక్రెటరీ రాకేష్ లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కార్యక్రమాల పై

# సమీక్ష సమావేశం

- అధికారులతో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి
- వచ్చే విద్యా సంవత్సరానికి ఏర్పాట్లు చేయాలి

**రంగారెడ్డి జిల్లా, మహా:** మంగళవారం జిల్లా సమీకృత కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతీమా సింగ్, లతో కలిసి ఇందిరమ్మ ఇండ్లు, త్రాగునీరు, రాజీవ్ యువ వికాసం స్కీం, యల్ ఆర్ ఎస్, స్టిచ్చింగ్ ఆఫ్ స్కూల్ యూనిఫాంలపై మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ ముందుగా ఇందిరమ్మ ఇండ్లపై మాట్లాడుతూ.. మున్సిపల్ కమీషనర్లు, యంపిడిఓలు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. ఈ డ్రైవ్ లో భాగంగా మే 5 వరకు లబ్దిదారులను సెలక్షన్ ఫైనల్ చేయాలన్నారు. దీని కోసం నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్లను నియమించడం జరిగిందన్నారు. రేపటి లోక నియెజవర్గం ప్రకారం ఎల్జిబిలిటీ క్రైటీరియా ఫైనల్ చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎలిజిబిల్ క్రైటీరియా ప్రకారం అదనంగా 20 శాతం లబ్దిదారుల డేటాను అధికారుల వద్ద ముందస్తుగా తయారు చేసుకోని అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 20 లోపు లిస్ట్ ఫైనల్ చేయాలని తెలిపారు. గెజిటెడ్ అధికారులు సూక్టనీ విధానంలో 21 ఏప్రిల్ నుండి 30 ఏప్రిల్ వరకు ఎంక్వాయిరీ పూర్తిచేయాలని గెజిటెడ్ అధికారులకు ఆధేశించారు. మున్సిపల్ కమీషనర్లు, ఏంపిడిఓలు ఫైనల్ లిస్ట్ ను కలెక్టర్ లాగిన్ లోకి పూష్ చేయాలని, ఆ తరువాత మే 5న జిల్లా ఇంచార్జీ మంత్రికి అందజేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ప్రతి అధికారు ఫీల్డ్ లోకి వెళ్లి ఎంక్వాయిరీ చేయాలని, 17 నుండి 20 వరకు ఇందిరమ్మ కమిటీల ద్వారా వచ్చిన లిస్ట్ ని వెరిపై చేసుకోవాలని అన్నారు. బెనిఫిషరీ విషయంలో అవకతవకలు జరుగకుండా చూడాలని అవకతవకలు జరిగినట్లు వస్తే అధికారులపై చర్యలు ఉంటాయన్నారు.

# విడిపోవాల్సిన అవసరం ఏర్పడింది

### బిల్‌గేట్స్‌తో విడాకులపై మెలిందా గేట్స్



మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్‌తో విడాకులపై మెలిందా గేట్స్ తాజాగా స్పందించారు. బిల్ గేట్స్‌తో విడిపోవడాన్ని 'చాలా అవసరం' అని అభివర్ణించారు. ఈ మేరకు ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. 'అత్యంత సన్నిహిత సంబంధంలో మీ విలువలను నిలబెట్టుకోలేకపోతే విడాకులు అవసరమే' అని వ్యాఖ్యానించారు. 'వివాహ బంధాన్ని ముగించడం చాలా చాలా కష్టం. విడిపోవాల్సిన అవసరం అప్పుడు ఏర్పడింది. జీవితంలో అది అత్యంత బాధాకరమైన విషయం. ఆ సమయంలో ఎంతో భయాందోళనకు గురయ్యాను. ఇప్పుడు నేను చాలా సంతోషంగా ఉన్నాను' అని మెలిందా గేట్స్ తెలిపారు. కాగా, గతంలో కూడా విడాలకు అంశంపై మెలిందా స్పందించిన విషయం తెలిసిందే. విడాకులకు ముందే ఆయనతో చాలా కాలం నుంచి దూరంగా ఉన్నట్లు వెల్లడించారు. విడాకులను తన జీవితంలో చోటుచేసుకున్న 'బాధాకరమైన విషయం'గా అభివర్ణించారు. అయితే, ఆ తర్వాత మాత్రం తన జీవితం అద్భుతంగా సాగుతోందని చెప్పారు.

చిన్న చిన్న పనులను సైతం తానే స్వయంగా చేసుకుంటున్నానని తెలిపారు. 1994లో బిల్‌గేట్స్, మెలిందా వివాహ బంధంతో ఒక్కటయ్యారు. వీరికి ముగ్గురు పిల్లలున్నారు. వివిధ కారణాల వల్ల దాదాపు మూడు దశాబ్దాల వివాహ బంధానికి స్వస్తి పలుకుతూ 2021లో వీరు విడాకులు తీసుకున్నారు. లైంగిక వేధింపుల కేసులో నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో బిల్‌గేట్స్ సంబంధాలు నెరపడం మెలిందాకు నచ్చలేదని, దీనిపై ఇద్దరి మధ్యా విబేధాలు వచ్చాయని అప్పట్లో వార్తలు గుప్పుమన్నాయి. అంతేకాదు, టాక్స్ ఎగ్గొట్టడం కోసమే విడాకులు తీసుకున్నారంటూ వీళ్లు విడిపోయినపుడు రకరకాల రూమర్స్ వచ్చాయి. ఇక విడాకుల అనంతరం 62 ఏళ్ల పౌలా హర్డ్‌తో బిల్‌గేట్స్ డేటింగ్‌లో ఉన్నారంటూ తెగ ప్రచారం జరుగుతోంది. 2023లో ఆస్ట్రేలియా ఓపెన్ టెన్నిస్ టోర్నీ, గతేడాది జరిగిన ఒలింపిక్స్, ముకేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ ప్రీవెడ్డింగ్ వేడుకలు సహా పలు ఈవెంట్స్‌లో ఇద్దరూ జంటగా దర్శనమిచ్చారు. దీంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారంటూ అంతా మాట్లాడుకుంటున్నారు. ఇక మెలిందా సైతం ప్రేమలో పడ్డట్టు అప్పట్లో వార్తలు వచ్చాయి. మాజీ టీవీ రిపోర్టర్ జాన్ డ్యూ ప్రీతో డేటింగ్ చేస్తున్నట్టు ఒక ఆన్‌లైన్ టాబ్లాయిడ్ రిపోర్టు చేసింది.

# రోజురోజుకు పెరుగుతున వేడి..! ఏసీ, కూలర్లకు భారీగా డిమాండ్..!

వేసవిలో కన్స్యూమర్ డ్యూరబుల్ కంపెనీల అమ్మకాలు పెరుగుతున్నాయి. గతేడాది భారీగా ఉష్ణోగ్రతలు నమోదైన నేపథ్యంలో అమ్మకాలు పెరిగాయి. ఈ సంవత్సరం సైతం వేడి పరిస్థితులు కొనసాగుతాయని వాతావరణ నిపుణులు అంచనా వేశారు. దాంతో ఈ ఏడాది ఏసీలు 30 నుంచి 35 శాతం, కూలర్లు 10శాతం, రిఫ్రిజిరేటర్ల అమ్మకాలు పది నుంచి 15శాతం వృద్ధి నమోదవుతుందని పరిశ్రమ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల వడ్డీ రేట్లను తగ్గించిన విషయం తెలిసిందే. దాంతో కూడా అమ్మకాలు పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. గత సంవత్సరం లాగే.. ఈ ఏడాది వేసవికాలంలో వేడిగా ఉంటుందని గోద్రేజ్ ఎంటర్‌ప్రైజెస్ గ్రూప్ బిజినెస్ హెడ్, ఈవీపీ కమల్ నంది తెలిపారు. ఈ క్రమంలో ఏసీలు, రిఫ్రిజిరేటర్లకు డిమాండ్ పెరుగుతోన్నది. వేసవిలో ముఖ్యంగా ఏసీలకు డిమాండ్ ఉన్నత వర్గాలకే పరిమితం కాకుండా.. అన్ని తరగతుల్లోనూ పెరుగుతున్నది. ఏసీ పరిశ్రమ 30 నుంచి 35శాతం, రిఫ్రిజిరేటర్లలో 10 నుంచి 15 శాతం వృద్ధిని నమోదు చేసింది. రాబోయే వేసవి కాలంలో ఏసీ అమ్మకాలలో 50 నుంచి 70 శాతం వాల్యూమ్ వృద్ధిని, రిఫ్రిజిరేటర్లలో 25 నుంచి 30 శాతం వాల్యూమ్ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నట్లు హైయర్ అప్లయెన్స్ ఇండియా అధ్యక్షుడు ఎన్ఎస్ సతీశ్ పేర్కొన్నారు. వేసవిలో ఉష్ణోగ్రతలు గరిష్ఠ స్థాయిలో ఉండడంతో శతలీకరణ ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతోందన్నారు. వినియోగదారులు సమర్థవంతమైన, స్మార్ట్, అనుకూలమైన, అధిక నాణ్యత గల ఉత్పత్తులను డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. గత సంవత్సరంతో పోలిస్తే డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ 6 శాతం తగ్గిందని కమల్ నంది తెలిపారు. దిగుమతి చేసుకుంటున్న ముడి సరుకు, దేశీయ మార్కెట్ నుంచి సేకరించిన వస్తువుల ధర పెరుగుదల కారణంగా ఇన్‌పుట్ ఖర్చు పెరిగిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో అన్ని కంపెనీల ఏసీలు, రిఫ్రిజిరేటర్ల ధరలు ఒకటి నుంచి రెండుశాతం వరకు పెరిగాయి. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చిత పరిస్థితుల కారణంగా ఈ సారి పరిశ్రమ ఏసీ భాగాలు, కాంప్రెసర్ల రవాణాలో జాప్యం జరిగే అవకాశం ఉందని.. దాని కారణంగా ఏసీ ఉత్పత్తులపై ప్రభావం పడే అవకాశం ఉందని మార్కెట్ పండితులు పేర్కొంటున్నారు. కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు పన్నుల నుంచి మినహాయింపు ఇవ్వడం, ఆర్‌బీఐ వడ్డీ రేట్లను తగ్గించిన నేపథ్యంలో డిమాండ్ పెరిగే అవకాశం ఉందని సతీశ్ పేర్కొన్నారు. ముఖ్యంగా మన్నికైన ఉత్పత్తులకు డిమాండ్ పెరుగుతుందన్నారు. ఆర్‌బీఐ రెండోసారి వడ్డీ రేట్లను తగ్గించడం, ద్రవ్యోల్బణం ఒత్తిడిని తగ్గించడం డిమాండ్ పెంచేందుకు సహాయపడుతుందని కేర్ ఏజ్ రేటింగ్ చీఫ్ ఎకనామిస్ట్ రజనీ సిన్హా పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ డిమాండ్‌లో మందగమనం ఉందని.. వ్యవసాయ ఉత్పత్తులు ఎక్కువగా ఉండడం, రాబోయే సీజన్‌లో రుతుపవనాల సీజన్‌లో వర్షాపాతం సాధారణంగా ఉంటుందన్న అంచనాల నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో డిమాండ్ పెరిగే అవకాశం ఉంది.



# స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు.. 76 వేలు దాటిన సెన్సెక్స్

భారత స్టాక్ మార్కెట్‌లో బుల్ జోరు కొనసాగింది. ఇటీవల అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రతీకార సుంకాలు.. చైనాఅమెరికా వాణిజ్య యుద్ధాల నేపథ్యంలో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. తాజాగా ట్రంప్ సుంకాల అమలను మూడునెలలు వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు. ఈ క్రమంలో మార్కెట్లలో సందడి కనిపించింది. దాదాపు మూడు రోజుల తర్వాత మంగళవారం మార్కెట్లు మొదటి నుంచి చివరకు వరకు లాభాల్లో ట్రేడయ్యాయి. చాలారోజుల తర్వాత సెన్సెక్స్ మళ్లీ 76వేల మార్క్‌ని దాటింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 75,157.26 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. మార్కెట్ మొదలైన ప్రారంభమైన కొద్దిసేపట్లోనే సెన్సెక్స్ దాదాపు 1600 వరకు పెరిగింది. ఇంట్రాడేలో 76,435.07 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. గరిష్ఠంగా 76,907.63 పాయింట్ల వరకు చేరింది. చివరకు 1,577.63 పాయింట్ల లాభంతో 76,734.89 వద్ద స్థిరపడింది. ఇక నిఫ్టీ 500 పాయింట్లు పెరిగి 23,328.55 వద్ద ముగిసింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు ఒక్కొక్కటి మూడు శాతం పెరిగాయి. రియల్టీ ఇండెక్స్ ఐదుశాతానికిపైగా పెరగడంతో అన్ని రంగాల సూచీలు లాభాల్లో ముగిశాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, శ్రీరామ్ ఫైనాన్స్, ఎల్అండ్‌టీ, టాటా మోటార్స్, యాక్సిస్ బ్యాంక్ నిఫ్టీలో భారీగా లాభాలను ఆర్జించగా.. హెచ్‌యూఎల్, ఐటీసీ నష్టపోయాయి.





# రుణ గ్రహీతలకు శుభవార్త

### వడ్డీరేట్లను తగ్గించిన ఎస్బీఐ

**న్యూఢిల్లీ:** దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) రుణ గ్రహీతలకు శుభవార్తను అందించింది. రిజర్వు బ్యాంక్ రెపో రేట్లను పావు శాతం తగ్గిస్తూ తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ఎస్బీఐ కూడా రుణాలపై వడ్డీరేటును అంతేస్థాయిలో కోత పెట్టింది. రెపో లింక్డ్ లెండింగ్ రేటు (ఆర్ఎల్ఎల్ఆర్)ని 25 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రుణరేటు 8.25 శాతానికి దిగొచ్చింది. దీంతోపాటు ఎక్స్‌టర్నల్ బెంచ్‌మార్క్ బేస్డ్ లెండింగ్ రేటు (ఈబీఎల్ఆర్)ని అంతే స్థాయిలో తగ్గించడంతో రేటు 8.65 శాతానికి దించింది. తగ్గించిన రేట్లు ఈ నెల 15 నుంచి అమలులోకి రానున్నట్టు పేర్కొంది. బ్యాంక్ తీసుకున్న తాజా నిర్ణయంతో ఇప్పటికే రుణాలు తీసుకున్నవారితో పాటు కొత్తగా రుణాలు తీసుకోనున్నవారికి ఆర్థిక ప్రయోజనాలు కలుగనున్నాయి. పడిపోతున్న దేశ ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి రిజర్వుబ్యాంక్ ఈఏడాదిలో వరుసగా రెండోసారి వడ్డీరేటును పావు శాతం తగ్గించిన విషయం తెలిసిందే.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా..**

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై కూడా వడ్డీరేటును బ్యాంక్ 25 బేసిస్ పాయింట్ల వరకు కోత పెట్టింది. ఈ నెల 15 నుంచి అమలులోకి వచ్చేలా ఏడాది నుంచి రెండేండ్లలోపు డిపాజిట్లపై వడ్డీరేటును 10 బేసిస్ పాయింట్లు తగ్గించడంతో రేటు 6.8 శాతం నుంచి 6.7 శాతానికి దిగింది. రెండేండ్ల నుంచి మూడేండ్ల లోపు కాలపరిమితి కలిగిన డిపాజిట్లపై వడ్డీని కూడా 6.9 శాతానికి తగ్గించింది. అంతకుముందు ఇది 7 శాతంగా ఉన్నది. మరోవైపు, 444 రోజుల కాలపరిమితితో కూడిన ప్రత్యేక డిపాజిట్ స్కీం అమృత్ వృష్టి స్కీంను మళ్లీ అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ స్కీంపై 7.05 శాతం వార్షిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది.



## దేశం-విదేశం | NATIONAL-INTERNATIONAL







# హార్వర్డ్ యూనివర్సిటీకి 200 కోట్ల డాలర్ల నిధుల్ని నిలిపేసిన ట్రంప్ సర్కార్

న్యూయార్క్: అమెరికాలోని ట్రంప్ సర్కారు.. కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. హార్వర్డ్ యూనివర్సిటీకి సుమారు రెండు వందల కోట్ల డాలర్ల నిధుల్ని ఆపేసింది. ఆ మొత్తం నిధుల్ని సీజ్ చేసినట్లు ట్రంప్ ప్రభుత్వం ప్రకటించింది. శ్వేతసౌధం విధించిన డిమాండ్లను యూనివర్సిటీ అంగీకరించలేదు. దీంతో ఆ వర్సిటీకి అందాల్సిన నిధుల్ని నిలిపివేశారు. వారం క్రితం హార్వర్డ్ వర్సిటీకి కొన్ని డిమాండ్ల జాబితాను వైట్‌హౌజ్ పంపింది. క్యాంపస్‌లలో యూద వ్యతిరేక విధానాలను అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని శ్వేత సౌధం కోరింది. దీనిలో భాగంగా వర్సిటీ పరిపాలనా మార్పులు చేయాలని సూచించింది. సిబ్బందిని అద్దె తీసుకునే విధానం, అడ్మిషన్ల ప్రక్రియలో మార్పులు చేయాలని వైట్‌హౌజ్ కోరింది. కానీ ట్రంప్ సర్కారు చేసిన అభ్యర్థనను హార్వర్డ్ యూనివర్సిటీ తిరస్కరించింది. తమపై ఆధిపత్యాన్ని ప్రదర్శించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని హార్వర్డ్ వర్సిటీ ఓ ప్రకటనలో తెలిపింది. విధానాలను మార్చుకోవాలని ట్రంప్ సర్కారు చేసిన సూచనను వ్యతిరేకించిన తొలి వర్సిటీగా హార్వర్డ్ నిలిచింది. యూద విద్యార్థులకు రక్షణ కల్పించడంలో ప్రఖ్యాత యూనివర్సిటీలన్నీ విఫలం అవుతున్నాయని అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఇటీవల పేర్కొన్నారు. గాజా యుద్ధం , ఇజ్రాయిల్‌కు మద్దతు ఇవ్వడం వంటి అంశాల నేపథ్యంలో అమెరికాలోని వర్సిటీల్లో ఆందోళనలు జరుగుతున్న విషయం తెలిసిందే. అయితే ప్రభుత్వం చేసిన డిమాండ్లకు తలొగ్గడం లేదని హార్వర్డ్ వర్సిటీ ప్రెసిడెంట్ అలన్ గార్బర్ ఓ లేఖలో తెలిపారు. డిమాండ్ల అంగీకరించకుంటే ఆర్థిక సాయం అందదని ప్రభుత్వం హెచ్చరించిందని ఆయన చెప్పారు.

# ట్రంప్ ఆదేశాలు.. నాసా డీఈఐ చీఫ్ నీలా రాజేంద్ర తొలగింపు





**వాషింగ్టన్ డీసీ:** నాసాలో పనిచేస్తున్న భారతీయ సంతతి ఉద్యోగి నీలా రాజేంద్ర ను తొలగించారు. నాసాకు చెందిన డైవర్సిటీ, ఈక్విటీ, ఇన్‌క్లూజన్(డీఈఐ) చీఫ్‌గా ఆమె వ్యవహరించారు. ఇటీవల ట్రంప్ జారీ చేసిన ఎగ్జిక్యూటివ్ ఆదేశాల వల్ల ఆమె ఆ జాబ్ కోల్పోవాల్సి వచ్చింది. దేశవ్యాప్తంగా ఉన్న ఇలాంటి ప్రోగ్రామ్‌లను రద్దు చేయాలని ట్రంప్ ఆ ఆదేశాల్లో కోరారు. వాస్తవానికి నీలా రాజేంద్రను తొలగించడానికి ముందు ఆమెకు మరో హోదాను ఇచ్చారు. టీమ్ ఎక్సలెన్స్ అండ్ ఎంప్లాయి సక్సెస్ శాఖకు హెడ్‌ను చేశారు. ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఆదేశాలు ఇచ్చిన తర్వాత ఆ పదవి కల్పించారు. కానీ ఆమెను ఉద్యోగం నుంచి తొలగించకుండా చేసిన ప్రయత్నం ఫలించలేదు. నాసాకు చెందిన జెట్ ప్రొపల్షన్ ల్యాబరేటరీ గత వారం ఓ ఈమెయిల్ షేర్ చేసింది. నాసాలో పనిచేస్తున్న ఉద్యోగులకు నీలా రాజేంద్రను తొలగించిన విషయం చెప్పినట్లు ఆ మెయిల్‌లో వెల్లడించారు. జెట్ ప్రొపల్షన్ ల్యాబ్‌లో నీలా రాజేంద్ర పనిచేయడం లేదని, మన సంస్థకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమెకు బెస్ట్ విషెస్ చెబుతున్నామని ఆ మెయిల్‌లో రాశారు. గత ఏడాది జెట్ ప్రొపల్షన్ ల్యాబ్‌లోని ఉద్యోగులను తొలించారు. డీఈవైలో పనిచేస్తున్న 900 మందిపై వేటు వేశారు. కానీ నీలా రాజేంద్రను అప్పుడు తొలగించలేదు. ట్రంప్ ఆదేశాలతో డైవర్సిటీ శాఖను మార్చి నెలలో నాసా మూసివేసినా.. రాజేంద్ర మాత్రం తన ఉద్యోగాన్ని కోల్పోలేదు. హోదా మార్చడంతో ఆమె వేటు నుంచి తప్పించుకున్నారు. కానీ ఆమె బాధ్యతలు అవే నిర్వర్తించారు. ఆమె కోసం కొత్త డిపార్ట్‌మెంట్‌ను క్రియేట్ చేశారు. లింక్డిన్‌లో నీలా రాజేంద్ర తన ప్రొఫైల్ మార్చిన కొన్ని రోజుల్లోనే మళ్లీ ట్రంప్ ఆదేశాలను కఠినంగా అమలు చేశారు. నాసా విధుల నుంచి ఆమెను తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. చాన్నాళ్లు నాసాలో నాయకత్వ హోదాలు నీలా రాజేంద్ర పనిచేశారు. నాసా డైవర్సిటీ శాఖ ఇంచార్జీగా చేశారు.

## 2018లో ఇరాన్‌తో ఒప్పందం రద్దు

ట్రంప్ తన మొదటి 2017-21 పదవీకాలంలో ఇరాన్‌తో సంబంధాలు అంతంతమాత్రంగానే సాగించారు. ఒబామా హయాంలో కుదిరిన అణు ఒప్పందాన్నికాస్తా 2018లో రద్దు చేశారు. అప్పటి నుంచి ఇరాన్-అమెరికా మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతన్నాయి. ఆ తర్వాత ఇరాన్‌పై ఆంక్షలు విధించడంతో రెండు దేశాల మధ్య సంబంధాలు మరింత క్షీణించాయి. ఆ తర్వాత అనేక సంవత్సరాలుగా పరోక్ష చర్చలు ఫలించకపోవడంతో.. ఇటీవల ట్రంప్ మళ్లీ అణు ఒప్పందం కుదుర్చుకునేందుకు ఆసక్తి వ్యక్తం చేశారు. కానీ, ఈ విషయంలో ఇరాన్ వైఖరి యథాతథంగా కొనసాగుతుండటం ఉద్రిక్తతలకు తెరపడటం లేదు.

### సూడాన్‌లో ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్

# బలగాల దాడులు

### 300 మంది పౌరులు మృతి



సైన్యం, పారామిలిటరీ మధ్య ఘర్షణతో ఆఫ్రికా దేశమైన సూడాన్ అట్టుడుకుతున్నది. రెండు దళాలకు చెందిన అధిపతుల మధ్య విభేదాలతో దేశం నరకకూపంగా మారిపోయింది. గత రెండేళ్లుగా జరుగుతున్న ఈ ఆధిపత్య పోరులో అనేక మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, తాజాగా ఆ దేశంలో జరిగిన దాడుల్లో వందలాది మంది ప్రాణాలు కోల్పోయారు. జామ్జామ్, అబూషాక్ శిబిరాలపై శుక్ర, శనివారాల్లో పారామిలిటరీ ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్స్ బలగాలు తీవ్ర దాడులకు పాల్పడ్డారు. ఈ దాడుల్లో 300 మందికిపైగా పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఐక్యరాజ్యసమితి మానవతా సంస్థ తాజాగా వెల్లడించింది. మృతుల్లో 20 మంది పిల్లలు కూడా ఉన్నట్లు పేర్కొంది. ఈ దాడుల్లో అనేక మంది గాయపడినట్లు నివేదించింది. కాగా, ప్రపంచంలోని అతి పేద దేశాల్లో సూడాన్ ఒకటి. 2023 ఏప్రిల్ 15న సూడాన్ సాధారణ మిలిటరీ, ర్యాపిడ్ సపోర్ట్ ఫోర్సెస్(ఆర్ఎస్ఎఫ్) అని పిలిచే పారామిలిటరీ బలగాల మధ్య యుద్ధం ప్రారంభమైంది. రెండు వర్గాలుగా విడిపోయిన సైనిక కమాండర్లు అధికారం కోసం ఒకరి మీద మరొకరు దాడులు చేసుకుంటున్నారు. ఈ దాడుల్లో ఇప్పటి వరకూ 30వేల మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. కోటి మందికిపైగా సూడాన్‌ను వదిలివెళ్లినట్లు గణాంకాలు చెబుతున్నాయి.



# అలహాబాద్ హైకోర్టు తీర్పులపై సుప్రీంకోర్టు అభ్యంతరం

**న్యూఢిల్లీ:** అలహాబాద్ హైకోర్టు ఇస్తున్న తీర్పులపై .. అత్యున్నత న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ హైకోర్టు నుంచి ఇటీవల వెలుబడిన కొన్ని తీర్పులను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. తన సమస్యను తానే కొని తెచ్చుకున్నట్లు ఇటీవల ఓ కేసు తీర్పు సమయంలో రేప్ బాధితురాలని అలహాబాద్ హైకోర్టు తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఇవాళ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మహిళలపై లైంగిక దాడి జరుగుతున్న కేసుల్లో.. తీర్పులు ఇస్తున్న జడ్జీలు అనుచిత వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషిలతో కూడిన ధర్మాసనం.. ఇటీవల అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా తప్పుపట్టింది. కేసు విషయంలో బెయిల్ ఇచ్చే అధికారం పూర్తిగా జడ్జి ఆధీనంలోనే ఉంటుందని, ఆ కేసుకు చెందిన సాక్ష్యాల ఆధారంగా బెయిల్ ఇవ్వవచ్చు అని, కానీ బాధితులపై అనవసరమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీంకోర్టు చెప్పింది. వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు జడ్జీలు చాలా జాగ్రత్తగా ఉండాలని జస్టిస్ గవాయి తెలిపారు. వీ ద వుమెన్ ఆఫ్ ఇండియా సంస్థ దాఖలు చేసిన సుమోటో కేసుపై విచారణ చేపడుతూ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. చేతులతో మైనర్‌ను వేధించడం, పైజామా విప్పడం లాంటి చర్యలు అత్యాచారం యత్నం కిందకు రావు అని ఓ కేసులో హైకోర్టు ధర్మాసనం చెప్పడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

# శిశువుల అక్రమ రవాణా జరిగితే లైసెన్స్‌ను రద్దు చేయండి : సుప్రీం కోర్టు ఆదేశం

శిశువుల అక్రమ రవాణా కేసుల విషయంలో ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. ఏ ఆస్పత్రిలోనైనా శిశువుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించింది. అంతేగాక శిశువుల అక్రమ రవాణాను నిరోధించేందుకు ప్రభుత్వానికి కఠిన మార్గదర్శకాలు ఇచ్చింది. ఉత్తరప్రదేశ్‌లో ఇటీవల ఒక ఆస్పత్రిలో నవజాత శిశువు చోరీకి గురయ్యాడు. దాంతో చిన్నారి తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అప్పటికే ఆ శిశువును విక్రయించిన దుండగుడిపై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఆ తర్వాత అలహాబాద్ హైకోర్టును ఆశ్రయించిన దంపతులకు నిరాశే మిగిలింది. కేసును విచారించిన న్యాయస్థానం నిందితుడికి బెయిల్ మంజూరు చేసింది. దాంతో తమకు న్యాయం జరగలేదని ఆరోపిస్తూ.. బాధిత దంపతులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఇప్పుడు ఈ కేసును అత్యున్నత న్యాయస్థానం విచారించింది. చిన్నారుల అక్రమ రవాణా కేసులపై యూపీ ప్రభుత్వ తీరుపైన, నిందితుడికి బెయిల్ మంజూరు చేసిన అలహాబాద్ హైకోర్టుపైన సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తంచేసింది. అక్రమ రవాణాకు సంబంధించిన పెండింగ్ కేసుల విచారణ దేశవ్యాప్తంగా ఎలా కొనసాగుతోందో తెలియజేయాలని హైకోర్టులను ఆదేశించింది. అంతేగాక నిందితుడి బెయిల్‌ను రద్దు చేసింది. శిశువుల అక్రమ రవాణా కేసులకు సంబంధించిన విచారణను 6 నెలలలోపు పూర్తిచేయాలని, రోజూవారీ విచారణను కూడా నిర్వహించాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీచేసింది. ఏ ఆస్పత్రిలోనైనా శిశువుల అక్రమ రవాణా జరిగినట్లు తేలితే లైసెన్స్ రద్దు చేయాలని ఆర్డర్ వేసింది. నిందితులను సకాలంలో పట్టుకోవడంలో పోలీసులు విఫలమయ్యారని ధర్మాసనం వ్యాఖ్యానించింది.



మహా పత్రిక
WWW.MAHAADAILY.COM | సినిమా వార్తలు | MOVIE NEWS | బుధవారం, హైదరాబాద్ | 16-04-2025
ANN తెలుగు



# చిరంజీవి విశ్వంభర ఫస్ట్ సింగిల్‌కు సూపర్ క్రేజ్

## టాప్ 1 ప్లేస్‌లో రమ రామ సాంగ్ ట్రెండింగ్

టాలీవుడ్ స్టార్ యాక్టర్ చిరంజీవి కాంపౌండ్ నుంచి వస్తోన్న సోషియో ఫాంటసీ ప్రాజెక్ట్ విశ్వంభర. బింబిసార ఫేం వశిష్ఠ మల్లిడి దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో త్రిష ఫీమేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్, రమ్య పసుపులేటి, సురభి, ఈషా చావ్లా, ఆష్రిత వేముగంటి నందూరి ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కాగా ఇటీవలే ఈ మూవీ నుంచి ఫస్ట్ సింగిల్ రమ రామను విడుదల చేశారని తెలిసిందే. ఈ పాటకు మ్యూజిక్ లవర్స్ నుంచి మంచి స్పందన వస్తోంది. ఈ పాట యూట్యూబ్‌లో నంబర్ 1 ప్లేస్‌లో ట్రెండింగ్ అవుతోంది. సరస్వతి పుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన ఈ పాటను ఎంఎం కీరవాణి కంపోజ్ చేయగా.. శంకర్ మహదేవన్, ఐరా ఉడుపి, లిప్సికా భాష్యం పాడారు. రమ రామ సాంగ్ విశ్వంభరకు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తుందనడంలో ఎలాంటి సందేహం లేదని తాజా వార్త చెప్పకనే చెబుతోంది. ఈ




మూవీని యూవీ క్రియేషన్స్ బ్యానర్‌పై వంశీ, ప్రమోద్ విక్రమ్ తెరకెక్కిస్తుండగా.. ఇప్పటికే రిలీజ్ చేసిన విశ్వంభర టైటిల్ లుక్, కాన్సెప్ట్ వీడియో మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని మే 9న విడుదల చేయనుండగా.. మేకర్స్ నుంచి స్పష్టత రావాల్సి ఉంది.



# ఏంటి.. రకుల్ ప్రీత్ సింగ్ ప్రగ్నెంటా... అందుకే అలా చేస్తుందా?

ఒకప్పుడు తెలుగులో టాలీవుడ్ టాప్ హీరోయిన్‌గా ఓ వెలుగు వెలిగిన అందాల ముద్దుగుమ్మ రకుల్ ప్రీత్ సింగ్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. దాదాపు టాలీవుడ్ టాప్ హీరోలందరితో నటించి అలరించింది. మహేష్ బాబు, ఎన్టీఆర్ , అల్లు అర్జున్, రామ్ చరణ్ వంటి స్టార్ హీరోల సరసన నటించి మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ భామ వరుస ఫ్లాపులతో డీలా పడింది. టాలీవుడ్‌లో అవకాశాలు తగ్గడంతో కోలీవుడ్, బాలీవుడ్‌లోకి వెళ్లి అక్కడ తన అదృష్టం పరీక్షించుకునే ప్రయత్నం చేసింది. కాని అక్కడ ఆమెకి సరైన సక్సెస్ రాలేదు. ఇక అవకాశాల కోసం ఫొటో షూట్లు, జిమ్ వీడియోలతో గ్లామర్‌గా కనిపించినా కూడా రకుల్‌ని పట్టించుకునే వారే కరువయ్యారు. రకుల్ సినిమాల్లో కనిపించి దాదాపు రెండేళ్లు కావొస్తోందంటే ఆమె పరిస్థితి ఏ రకంగా ఉందో మనకి అర్థం అవుతుంది. ఇక సినిమా అవకాశాలు తగ్గడంతో ఈ భామ తను ప్రేమించిన జాకీ భగ్నానీని వివాహం చేసుకుంది. వారి వివాహం గత ఏడాది ఫిబ్రవరి 21న జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన వివాహ వేడుకతో రకుల్, జాకీ ఒక్కటి కాగా, వారి వివాహం పంజాబీ సాంప్రదాయ పద్ధతిలో జరగ్గా.. ఆ తర్వాత వరుడి సాంప్రదాయం ప్రకారం సింధి పద్ధతిలో అట్టహాసంగా జరిగింది. ఇక రీసెంట్ గా రకుల్, జాకీల జంట.. తమ తొలి వివాహ వార్షికోత్సవాన్ని కూడా ఘనంగానే జరుపుకున్నారు. అయితే జాకీ, రకుల్ జంట.. త్వరలో తల్లిదండ్రులు కానున్నారని బీటౌన్‌లో ఓ వార్త జోరుగా ప్రచారం సాగుతోంది. సాధారణంగా రకుల్.. టైట్ ఫిట్ అండ్ గ్లామరస్ డ్రస్సుల్లో ఎప్పటికప్పుడు కనిపిస్తుంటుంది. కానీ ఇప్పుడు ఫుల్ కంఫర్ట్ అండ్ ఫ్రీ డ్రెస్సుల్లో కనిపిస్తుండే సరికి గర్భిణీ అవ్వడం వల్ల డ్రెస్సింగ్ సెన్స్ లో ఛేంజ్ తీసుకొచ్చిందని నెటిజన్స్ ముచ్చటించుకుంటున్నారు. దీనికి తోడు జాకీ తమ కిచెన్ లో ఎంతో ప్రేమగా వంట చేస్తూ కనిపించే సరికి.. రకుల్ కోసమే జాకీ ఇంత కష్టపడుతున్నాడు అనుకుంటా అని నెట్టింట జోరుగా చర్చలు నడుస్తున్నాయి. జాకీ దగ్గరుండి రకుల్‌ని జాగ్రత్తగా చూసుకుంటున్నారని , త్వరలోనే రకుల్ ప్రెగ్నెన్సీ విషయాన్ని అనౌన్స్ చేయనున్నారని అంటున్నారు.

# ఆ హాలీవుడ్ సినిమా చూసి వారం రోజులు డిప్రెషన్‌లోకి వెళ్లాను : కల్కి దర్శకుడు నాగ్ అశ్విన్

టాలీవుడ్ యువ దర్శకుడు నాగ్ అశ్విన్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. రీసెంట్‌గా ఒక కాలేజి స్టూడెంట్స్‌తో చిట్ చాట్ నిర్వహించాడు నాగ్ అశ్విన్. ఈ చిట్ చాట్‌లో నాగ్ అశ్విన్ తన జీవితంలో ఒకసారి తీవ్ర డిప్రెషన్‌లోకి వెళ్లిన విషయాన్ని వెల్లడించారు. 2008లో తాను జ్ఞాపకాల అంశంతో ఒక కథ రాసుకున్నానని, రెండేళ్ల తర్వాత అదే కాన్సెప్ట్‌తో హాలీవుడ్ డైరెక్టర్ క్రిస్టోఫర్ నోలన్ తెరకెక్కించిన 'ఇన్సెప్షన్' సినిమా ట్రైలర్ చూసి తాను నిరాశలోకి జారిపోయానని తెలిపారు. "'ఇన్సెప్షన్' ట్రైలర్ చూసిన తర్వాత వారం రోజుల పాటు డిప్రెషన్‌లో ఉన్నాను. నా కథ జ్ఞాపకాల ఆధారంగా ఉంటే, 'ఇన్సెప్షన్' కలల అంశంతో రూపొందింది. ఈ రెండు కాన్సెప్ట్‌లు దాదాపు సమానంగా ఉండటం నన్ను బాగా ప్రభావితం చేసింది. ఆ సమయంలో నేను పూర్తిగా కుంగిపోయాను" అని నాగ్ అశ్విన్ వివరించారు. అదే కార్యక్రమంలో ఆయన మరికొన్ని ఆసక్తికర విషయాలను కూడా పంచుకున్నారు. ఒక సినిమా విజయవంతం కావడానికి ఎడిటింగ్




కీలకమని, తాను గతంలో పలు సినిమాలకు ఎడిటర్‌గా పనిచేశానని చెప్పారు. "'ఖలేజా', 'డియర్ కామ్రేడ్' సినిమాలను నేను ఎడిట్ చేసి ఉంటే బహుశా మరింత బాగుండేవేమో" అని ఆయన అభిప్రాయపడ్డారు. కామెడీ సినిమాలను ఇష్టపడే నాగ్ అశ్విన్‌కు దర్శకుడు జంధ్యాల చిత్రాలు ప్రత్యేకంగా నచ్చుతాయని తెలిపారు. నాగ్ అశ్విన్ ఈ చర్చలో తన సినీ ప్రయాణం, వ్యక్తిగత అనుభవాలను ఓపెన్‌గా పంచుకోవడం విద్యార్థులను ఆకట్టుకుంది. 'కల్కి 2898 AD'తో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఈ దర్శకుడు, సీక్వెల్‌తో మరిన్ని అద్భుతాలు సృష్టించేందుకు సన్నద్ధమవుతున్నారు.

# అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' మేకర్స్‌కు లీగల్ నోటీసులు పంపిన మ్యూజిక్ మాస్ట్రో.. రూ.5 కోట్లు డిమాండ్

తమిళ హీరో అజిత్ నటించిన తాజా చిత్రం 'గుడ్ బ్యాడ్ అగ్లీ'. దర్శకుడు అధిక్ రవిచంద్రన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఏప్రిల్ 10న విడుదలైన విషయం తెలిసిందే. ప్రముఖ చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్ రూపొందిన ఈ చిత్రానికి ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా తాజాగా షాక్ ఇచ్చారు. మేకర్స్‌కు లీగల్ నోటీసులు పంపారు. ఈ సినిమాలో గతంలో తాను స్వరపరిచిన మూడు పాటలను అనుమతి లేకుండా ఉపయోగించుకున్నారని నోటీసుల్లో పేర్కొన్నారు. 'నాట్టుపుర పట్టు' అనే తమిళ చిత్రం నుంచి 'ఓథ రుబాయుమ్ తేరెన్', 'సకలకళా వల్లవన్' అనే తమిళ చిత్రం నుంచి 'ఇలమై ఇధో ఇధో' పాట, 'విక్రమ్' చిత్రంలోని 'ఎన్ జోడి మంజ కురువి' పాటలను తన అనుమతి లేకుండా రీ క్రియేట్ చేసి అజిత్ 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రంలో వాడారని తెలిపారు. అందుకుగానూ రూ.5 కోట్లు పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంతేకాదు సినిమాలో ఆ సాంగ్స్‌ను వెంటనే తొలగించి క్షమాపణలు చెప్పాలని కోరారు. మరోవైపు 'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో త్రిష ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించింది. యోగిబాబు, రాహుల్ దేవ్, అర్జున్ దాస్, సునీల్, ప్రభు ఇతక కీలక పాత్రల్లో నటించారు.






# క్రీడా వార్తలు | SPORTS NEWS





# థ్రిల్లర్ మ్యాచ్‌లో పంజాబ్ విక్టరీ

## కోల్ కతాను ఖంగు తినిపించిన చాహల్ ఉత్కంఠకు గురిచేసిన లోస్కోరింగ్ మ్యాచ్

**మహా:** క్షణం..క్షణం ఉత్కంఠ. లోస్కోరింగ్ మ్యాచ్‌లో కోల్ కతాకు చుక్కలు చూపించి పంజాబ్ సూపర్ అనిపించుకుంది. భల్లే ..భల్లే అంటూ విక్టరీని అందుకుంది. ఐపీఎల్ 18వ సీజన్‌లో భారీ స్కోర్ల మ్యాచ్‌లకు ఏమాత్రం తీసిపోని విధంగా లో స్కోరింగ్ గేమ్‌లోనూ ఉత్కంఠ రేకెత్తిస్తున్నాయి. ముల్లనూర్ వేదికా పంజాబ్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ మధ్య మ్యాచ్ థ్రిల్లర్‌ను తలపించింది. కొండంత స్కోర్ కొడుతుందనుకున్న పంజాబ్ 15.3 ఓవర్లకే కుప్పకూలగా.. హిట్టర్లతో నిండి కోల్‌కతా ఇన్నింగ్స్ 15.1 ఓవర్లకే ఆలౌట్ అయింది. 112 పరుగుల ఛేదనలో యజ్వేంద్ర చాహల్(428) విజృంభణతో అల్లాడిన డిఫెండింగ్ ఛాంపియన్‌ను ఆండ్రూ రస్సెల్(17) గెలిపించేందుకు సర్వశక్తులు ఒడ్డాడు. కానీ, యాన్సెన్ అతడిని బౌల్డ్ చేసి పంజాబ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

**చాహల్ మ్యాజిక్**

62తో పటిష్ఠ స్థితిలో ఉన్న కోల్‌కతాను చాహల్ దెబ్బకొట్టాడు. రహానేను ఎల్బీగా వెనక్కి పంపిన అతడు కాసేపటికే రఘువంశీని ఔట్ చేసి మ్యాచ్‌ను పంజాబ్ వైపు తిప్పాడు. అతడి స్పిన్ మాయాజాలంతో రింకూ సింగ్ స్టంపౌట్ కాగా.. ఆ తర్వాత వచ్చిన రమన్‌దీప్ సింగ్ స్లిప్‌లో శ్రేయస్ చేతికి చిక్కాడు. అంతే.. యాన్సెన్ సూపర్ బాల్‌తో హర్షిత్ రానా()ను బౌల్డ్ చేసి కోల్‌కతాను ఆలౌట్ అంచుల్లోకి నెట్టాడు. అయితే.. చాహల్ వేసిన 14వ ఓవర్లో ఆండ్రూ రస్సెల్(17) రెండో బంతిని లాంగాఫ్‌లో సిక్సర్‌గా మలిచాడు. అదే ఊపులో 78 మీటర్ల సిక్సర్, ఫోర్‌తో 16 రన్స్ సాధించాడు. ఆ తర్వాత అర్ష్‌దీప్ ఓవర్లో వైభవ్ అరోరా(0) ఆఖరి బంతికి వికెట్ కీపర్ ఇంగ్లిస్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అయినా రస్సెల్ ఉన్నాడనే భరోసాతో ఉన్న కోల్‌కతా ఆశల్ని ఆవిరి చేస్తూ యాన్సెన్ తొలి బంతికే బౌల్డ్ చేశాడు. అంతే.. 16 పరుగుల తేడాతో పంజాబ్ సూపర్ విక్టరీని సొంతం చేసుకుంది.

## పంజాబ్ పంజా

**ఉప్పల్ స్టేడియంలో సన్‌రైజర్స్ చేతిలో కంగుతిన్న పంజాబ్ కింగ్స్ పంజా విసిరింది. ఐపీఎల్ చరిత్రలోనే అత్యల్ప లక్ష్యాన్ని కాపాడుకొని కోల్‌కతాకు పెద్ద షాకిచ్చింది. చాహల్(4-28) విజృంభణతో ధాటిగా ఆడుతున్న అజింక్యా రహానే(17), అంగ్‌క్రిష్ రఘువంశీ(37)లు పెవిలియన్ చేరారు. దాంతో,76కే కోల్‌కతా 4 వికెట్లు పడ్డాయి. ఆ కాసేపటికే మ్యాక్స్‌వెల్ బౌలింగ్‌లో వెంకటేశ్ అయ్యర్ ఎల్బీగా ఔటయ్యాడు.**

# భారత కెప్టెన్‌కు అరుదైన గౌరవం

## వాంఖడే మైదానంలోని ఒక స్టాండ్‌కు రోహిత్ పేరు

**మహా:** భారత కెప్టెన్ రోహిత్ శర్మకు అరుదైన గౌరవం లభించనుంది. ముంబై క్రికెట్ అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. వాంఖడే మైదానంలోని ఒక స్టాండ్‌కు రోహిత్ పేరు పెట్టనుంది. ఈ విషయాన్ని మంగళవారం ఎంసీఏ ప్రతినిధులు మీడియాకు వెల్లడించారు. ఐపీఎల్ 18వ సీజన్ సందర్భంగా సన్ రైజర్స్‌తో మ్యాచ్ సమయంలోనే రోహిత్ పెవిలియన్‌ను ఆవిష్కరించే అవకాశముంది. మంగళవారం ముంబై క్రికెట్ అసోసియేషన్ వార్షిక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వాంఖడేలోని స్టాండ్స్‌కు క్రికెట్ దిగ్గజాల పేర్లపై చర్చించారు అధికారులు. ఈ క్రమంలోనే భారత జట్టుకు, ముంబై క్రికెట్‌కు విశేష సేవలందించిన హిట్‌మ్యాన్‌ను గొప్పగా గౌరవించాలని అనుకున్నారంతా. 'వాంఖడేలోని దెవిచ పెవిలియన్‌కు రోహిత్ శర్మ స్టాండ్‌గా నామకరణం చేయాలని తీర్మానించాం' అని ఎంసీఏ అధ్యక్షుడు అజింక్యా నాయక్ తెలిపాడు.

# చరిత్ర సృష్టించిన గుంటూరు కుర్రాడు.. తొలి సీఎస్‌కే ప్లేయర్‌గా



ఐపీఎల్ 2025లో చెన్నై సూపర్ కింగ్స్ వరుస పరాజయాల తర్వాత తిరిగి పుంజుకుంది. ఎక్నా స్టేడియం వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 5 వికెట్ల తేడాతో సీఎస్‌కే గెలుపొందింది. ఈ విజయంలో కెప్టెన్ ధోని(26), దూబే(43), రచిన్ రవీంద్ర(37)లది కీలక పాత్ర. సీఎస్‌కే గెలుపులో వీరు ముగ్గురుతో పాటు మరో యువ ఆటగాడు కూడా తన వంతు పాత్ర పోషించాడు. అతడే భారత అండర్ 19 టీమ్ మాజీ వైస్ కెప్టెన్, గుంటూరు కుర్రాడు షేక్ రషీద్. షేక్ రషీద్ సీఎస్‌కే తరపున తన ఐపీఎల్ అరంగేట్రంలోనే అందరిని ఆకట్టుకున్నాడు. 167 పరుగుల లక్ష్య చేధనలో దూకుడుగా ఆడుతూ చెన్నైకి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చాడు. ఈ మ్యాచ్‌లో 19 బంతులు ఎదుర్కొన్న రషీద్.. 6 ఫోర్లతో 27 పరుగులు చేసి ఔటయ్యాడు. మరో ఓపెనర్ రచిన్ రవీంద్రతో కలిసి తొలి వికెట్‌కు 52 పరుగుల కీలక భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు.

## సామ్ కుర్రాన్ రికార్డు బద్దలు..

ఈ మ్యాచ్‌లో షేక్ రషీద్ ఓ అరుదైన ఘనత సాధించాడు. ఐపీఎల్‌లో సీఎస్‌కే తరఫున ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన అతి పిన్న వయస్కుడిగా రషీద్ నిలిచాడు. ఈ ఆంధ్రా ఆటగాడు కేవలం 20 ఏళ్ల 202 రోజుల వయస్సులో ఈ ఫీట్ సాధించాడు. అంతకుముందు ఈ రికార్డు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ సామ్ కుర్రాన్ పేరిట ఉండేది. కుర్రాన్ ఐపీఎల్ 2020లో సీఎస్‌కే తరపున 22 ఏళ్ల 132 రోజుల వయస్సులో ఇన్నింగ్స్‌ను ఓపెన్ చేశాడు. తాజా మ్యాచ్‌తో కుర్రాన్ ఆల్‌టైమ్ రికార్డును రషీద్ బ్రేక్ చేశాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో రషీద్‌ను రూ.30 లక్షల బేస్ ప్రైస్‌కు సీఎస్‌కే కొనుగోలు చేసింది. రషీద్ తన కెరీర్‌లో ఇప్పటివరకు 19 ఫస్ట్ క్లాస్‌లు మ్యాచ్‌లు ఆడి 37. 62 సగటుతో 1204 పరుగులు చేశాడు. అంతే కాకుండా 12 లిస్ట్‌ఎ, 17 టీ 20 మ్యాచ్‌లు ఆడాడు.

# ఏం మ్యాచ్ రా.. మావా హై టెన్షన్.. గేమ్

**మహా:** లో స్కోర్.. హైటెన్షన్. నరాలు తెగిపోతున్నా.. కళ్ళార్పకుండా చూసే అద్భుతం ఇది. ఏం మ్యాచ్ రా మావా. ఊపిరి బిగపట్టి చూశాం అంటూ నెటిజన్లు ఐపిఎల్ లో హైఫీస్ట్ మ్యాచ్ గా కేకేఆర్, పంజాబ్ కింగ్స్ మ్యాచ్ ను అభివర్ణిస్తున్నారు. చాహల్ స్పిన్ మ్యాజిక్‌తో ఓడిపోవాల్సిన మ్యాచ్‌ను పంజాబ్ కింగ్స్ కైవసం చేసుకుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఉత్కంఠ పోరులో కోల్‌కతా నైట్ రైడర్స్ 16 పరుగుల తేడాతో ఓటమిపాలయింది. తొలుత బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ 15.3 ఓవర్లలో 111 పరుగులకు ఆలౌట్ కాగా, కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టు 15.1 ఓవర్లలో 95 పరుగులకు ఆలౌట్ అయింది. ఆఖర్లో ఆండ్రీ రసెల్ బౌండరీల మోత మోగించినా ఫలితం లేకుండా పోయింది. ఐపీఎల్ 2025లో లో స్కోర్ హై టెన్షన్ మ్యాచ్ .



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY KANDI RAMACHANDRA REDDY, printed at SRI MATHA PRINTERS, H.NO.1-1-562/1, GANDHI NAGAR, HYDERABAD. Telangana- 500020,
PUBLISHED AT 43/A, MLA Colony, Road No. 12, Banjara Hills, Hyderabad. Telangana- 500034. RNI NO : APTEL/2003/09316. PH NO : 7436939999, Email : mahaapatrika@gmail.com